# తెలుగురాష్ట్రం

APTEL/2016/66202

తెలుగు దినపత్రిక

అమలాపురం | సంపుటి : 10 సంచిక : 265 | ఎడిటర్ : ఎ. రాజశేఖర్ | ఆదివారం 25 జనవరి 2026 | పేజీలు 8 వెల : 5/-

published : Amalapuram Vol:10 Issue : 265 25-01-2026 Editor : A.RAJASEKHAR Pages : 8 Rs: 5/-


## కేంద్ర మంత్రితో సీఎం భేటీ



వార్త 2లో

## క్రెడిట్ చోరీ అంటున్న వారికి
# ఏం క్రెడిట్ ఉంది?



- నరకాసురుడు లాంటి వ్యక్తి మళ్లీ వస్తే నాశనమే
- ల్యాండ్ టైట్లింగ్ లాంటి దుర్మార్గపు చట్టాన్ని రద్దు చేసి ప్రజల
- ఆస్తుల్ని కాపాడాం
- ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి అభివృద్ధి ఆగదు
- స్వచ్ఛాంధ్రలో భాగంగా రూ. 573 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు
- వచ్చే ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలు
- చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో సీఎం చంద్రబాబు

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నేరస్తులు రాజకీయాలు చేస్తే ఏమవుతుందో గత ఐదేళ్లూ చూశామని, మంచి-చెడుకి వ్యత్యాసం ఏంటో ప్రజలు తెలుసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు. చెడ్డ వ్యక్తులను ప్రోత్సహిస్తే సమాజానికి హాని జరుగుతుందని, స్వచ్ఛమైన ఆలోచనలు ఉంటేనే భవిష్యత్ బాగుంటుందని అన్నారు. చిత్తూరు జిల్లా నగరిలో స్వర్ణాంధ్ర --స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. వ్యర్థాల సేకరణ కోసం ఉద్దేశించిన స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ప్రజా వేదిక వద్ద ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లతో పాటు మెప్మా, డ్వాక్రా మహిళలు తయారు చేసిన ఉత్పత్తులను పరిశీలించారు. పలువురు పారిశుద్ధ్య కార్మికుల సేవలను అభినందిస్తూ సన్మానించారు. అనంతరం ప్రజా వేదిక సభలో పాల్గొని ప్రసంగించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ" నగరిలో ఏర్పాటు చేసిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. ఏడాది క్రితం ఈ కార్యక్రమాన్ని ఒక ఉద్యమంలా ప్రారంభించాం. స్వచ్ఛాంధ్ర అనేది కేవలం ఒక ప్రభుత్వ కార్యక్రమం కాదు...ఇది మన జీవన విధానం కావాలి. అందుకే ప్రతి నెలా 3వ శనివారం నాతో సహా నేతలు, అధికార యంత్రాంగం హాజరవుతున్నాము. సమైక్యాంధ్రలో ముఖ్యమంత్రిగా జన్మభూమి, పచ్చదనం-పరిశుభ్రత కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాను. స్వచ్ఛాంధ్రలో కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వాములు కావాలి. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రంలో మొత్తం రూ.573 కోట్లతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నాం. స్వచ్ఛభారత్ మిషన్ అర్బన్ 2.0లో భాగంగా సాలిడ్ వేస్ట్ ప్రాసెసింగ్ కింద 101 ఇంటిగ్రేటెడ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్?మెంట్ ప్రాజెక్టులను రూ.510 కోట్లతో చేపడుతున్నాం. రూ.2.21 కోట్ల విలువైన 9,048 హోం కంపోస్టింగ్ బిన్స్ హౌస్ హోల్డ్ వేస్ట్ ప్రాసెసింగ్ కోసం మెప్మా ఆర్పీలకు సమకూర్చడం జరిగింది. గ్రామాల్లో ఇంటింటికీ చెత్త సేకరణ కోసం స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ్ 2.0 కింద రూ.6.7 కోట్లతో 200 వ-ఆటోలు, 12,000 ట్రైసైకిళ్లు, 5,000 పుష్?కార్ట్స్ సిద్ధం చేశాం. గతేడాది నుంచి స్వచ్ఛాంధ్ర కార్యక్రమం కింద విస్తృతంగా పరిశుభ్రతా డ్రైవ్?లు చేపట్టాం. లెగసీ వేస్ట్ తొలగింపులో రికార్డులు సృష్టించాం. పట్టణాల్లో ఇప్పటి వరకు 105 లక్షల మెట్రిక్ టన్నుల పాత చెత్త తొలగించాం. గ్రామీణ ప్రాంతాల్లో 7 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను క్లియర్ చేస్తున్నాం. మార్చి 2026 నాటికి లెగసీ వేస్ట్ తొలగింపులో 100 శాతం లక్ష్యం చేరుకుంటాం. పట్టణాలో

- తరువాయి 2లో..



## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా
# ఎదుగుతోంది..

- ప్రపంచంలో అత్యధిక యువత మన దేశంలోనే ఉందన్న ప్రధానమంత్రి
- యువతకు అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ఉద్దేశమన్న మోదీ
- వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాల ద్వారా విదేశాల్లోని భారత యువతకు అవకాశాలు లభిస్తాయని వెల్లడి



భారతదేశం సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యధిక యువత కలిగిన దేశం మనదని ఆయన అన్నారు. దేశవ్యాప్తంగా 45 ప్రదేశాల్లో 18వ రోజ్‌గార్ మేళాను నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రధాని మోదీ వర్చువల్‌గా

2లో..

## విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదు: చంద్రబాబు



**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

విద్యుత్ ఛార్జీల పెంపుపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో ఇకపై విద్యుత్ ఛార్జీలు పెంచే ప్రసక్తే లేదని ఆయన స్పష్టంగా తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో వచ్చే ఐదేళ్లపాటు విద్యుత్ ఛార్జీల పెంపు ఉండదని హామీ ఇచ్చారు. శనివారం నగరిలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన సీఎం చంద్రబాబు, ప్రజలకు భారం పడకుండా పాలన కొనసాగించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. "చెడును గుర్తు పెట్టుకోండి, మంచిని ప్రోత్సహించండి. ప్రభుత్వం సమర్థవంతంగా పనిచేస్తే ప్రజల జీవితాల్లో పెద్ద మార్పులు తీసుకురావచ్చు" అని ఆయన పేర్కొన్నారు. గత ఐదేళ్లలో రాష్ట్ర ప్రజలపై భారీగా విద్యుత్ ఛార్జీల భారం మోపారని సీఎం

- తరువాయి 2లో..

## బ్లోఅవుట్ బాధితులకు
## రూ.10 వేల ఆర్థికసాయం



**అమలాపురం, జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని మలికిపురం మండలం ఇరుసుమండలో ఇటీవల చోటుచేసుకున్న బ్లోఅవుట్ ఘటన నేపథ్యంలో బాధితులకు ఓఎన్జీసీ కీలక ప్రకటన చేసింది. ఈ ఘటనతో ప్రభావితమైన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఓఎన్జీసీ ముందుకొచ్చింది. ఇరుసుమండ,

- తరువాయి 2లో..

## నేడు పలు జిల్లాల్లో వర్షాలు



**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

బంగాళాఖాతం నుంచి వీస్తున్న తూర్పు గాలుల ప్రభావంతో ఆంధ్రప్రదేశ్?లోని పలు జిల్లాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ వెల్లడించింది. ఆదివారం చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడనున్నట్లు తెలిపింది. వాతావరణ మార్పుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో మేఘావృత వాతావరణం కొనసాగుతుందని పేర్కొంది. అలాగే నెల్లూరు, అన్నమయ్య జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశముందని APSDMA అంచనా వేసింది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాతావరణ పరిస్థితుల ప్రభావంతో ఈ వర్షాలు నమోదవుతాయని అధికారులు

- తరువాయి 2లో..

## నేడునాందేడ్‌లో డిప్యూటీ సీఎం పవన్ పర్యటన

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

జనవరి 25న మహారాష్ట్రలోని నాందేడ్ పట్టణంలో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యటించనున్నారు. ఉదయం హైదరాబాద్ నుంచి ప్రత్యేక విమానంలో నాందేడ్?కు చేరుకుని, శ్రీ హజూర్ సాహిబ్ జీ గురుద్వారాను దర్శించుకుంటారు. అక్కడ సిక్కు సంప్రదాయం ప్రకారం తలపాగా ధరించి, చౌర్ సాహిబ్ సేవ, అర్దాస్ కార్యక్రమాల్లో కూడా పవన్ కళ్యాణ్ పాల్గొననున్నారు. గురుద్వారా కమిటీ ఆధ్వర్యంలో పవన్ కళ్యాణ్ కు, సత్కారం చేయనున్నారు.



## కిటకిటలాడుతున్న
# తిరుమల..

- సర్వదర్శనానికి 24 గంటలు
- శ్రీవారి దర్శనానికి పోటెత్తుతున్న భక్తులు
- భక్తులతో నిండిపోయిన అన్ని కంపార్టుమెంట్లు
- నిన్న స్వామిని దర్శించుకున్న 69,726 మంది భక్తులు

- మిగతా 2 లో..





## తొలిసారి అమరావతి రాజధానిలో
## 77 వ గణతంత్ర దినోత్సవాలకు
# సర్వం సిద్ధం

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

అమరావతి రాజధాని పరిధి విశాల విస్తీర్ణంలో సువిశాలంగా, సుందరంగా అభివృద్ధి చేసిన కోర్ క్యాపిటల్

- తరువాయి 2లో..



## 2047 నాటికి ఎయిర్ పోర్టుల సంఖ్య
# 350కి పెంపు
## కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



2047 నాటికి దేశంలోని విమానాశ్రయాల సంఖ్యను ప్రస్తుతం ఉన్న 164 నుండి 350కి పెంచడమే లక్ష్యమని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడు వెల్లడించారు. దావోస్?లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సులో ఆయన మాట్లాడుతూ, భారత విమానయాన సంస్థలు ఇప్పటికే 1,700 కొత్త విమానాల కోసం ఆర్డర్లు ఇచ్చాయని, వీటి రాకతో దేశీయ విమానయాన సామర్థ్యం మూడు రెట్లు వృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఏటా 10 నుండి 12 శాతం వృద్ధిరేటుతో భారత్ ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్‌గా ఎదగడమే కాకుండా, మూడో అతిపెద్ద మార్కెట్?గా అవతరించిందని ఆయన వివరించారు. దేశీయంగా తయారీ రంగాన్ని ప్రోత్సహించడం, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను వినియోగించడం ద్వారా గ్లోబల్ సప్లై చైన్‌లో భారత్ కీలక భాగస్వామిగా మారనుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



## నేడు టీడీపీ పార్లమెంటరీ పార్టీ భేటీ

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

ఆంధ్రప్రదేశ్ (ూఅస్త్రతీుూతీుసవంస్త్ర) టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. గుంటూరు జిల్లా ఉండవల్లి క్యాంప్ కార్యాలయంలో ఈ నెల 25వ తేదీ మధ్యాహ్నం ఈ సమావేశం జరగనుంది..ఈ సమావేశానికి పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అధ్యక్షత వహించనున్నారు. రాబోయే బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై ఈ సమావేశంలో చర్చించనున్నారు. పార్లమెంట్?లో లేవనెత్తాల్సిన కీలక అంశాలపై చంద్రబాబు పార్టీ సభ్యులకు దిశానిర్దేశం చేయనున్నారు.

## బాలికలే భవిష్యత్ దీపికలు: లోకేష్

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. బాలికలే భవిష్యత్ దీపికలని పేర్కొన్నారు. 'సరైన నైపుణ్యాలు, అవకాశాలు కల్పిస్తే బాలికలు ఆకాశమే హద్దుగా రాణిస్తారు. వారి హక్కులు, విద్య, భద్రత కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. బాలికలపై వివక్షను విడనాడదాం.. వారికి సమాన హక్కులు కల్పిద్దాం" అని లోకేశ్ అన్నారు.

# అమరావతి ఒక నమ్మకం...

## సీఎన్ఎన్-న్యూస్18 కథనంపై మంత్రి లోకేశ్ స్పందన

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**



రాష్ట్ర రాజధాని అమరావతి కేవలం ఓ నిర్మాణ గాథ కాదని, అదొక నమ్మకమని ఏపీ మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. అమరావతిపై ప్రముఖ జాతీయ మీడియా సంస్థ సీఎన్ఎన్-న్యూస్18 ప్రసారం చేసిన ప్రత్యేక కథనాన్ని ఆయన ప్రశంసించారు. ఈ మేరకు తన సోషల్ మీడియా ఖాతాలో ఓ పోస్ట్ చేశారు. కృష్ణా నది ఒడ్డున సుస్థిరమైన, ప్రజాకేంద్రీకృత, పచ్చని, ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దాలనేది తమ దార్శనికత అని లోకేశ్ పేర్కొన్నారు. అమరావతి ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, అలాగే ఈ ప్రాంత రైతుల కలలకు ప్రతిరూపమని ఆయన అభివర్ణించారు. అమరావతికి సంబంధించిన అన్ని కోణాలను తమ గ్రౌండ్ రిపోర్ట్ ద్వారా వాస్తవాలను వెలుగులోకి తెచ్చినందుకు సీఎన్ఎన్-న్యూస్18 బృందానికి, జర్నలిస్ట్ రోహిణి స్వామికి లోకేశ్ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కథనంలో రాజధాని కోసం రైతులు పడిన కష్టాలను, వారి పోరాటాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారని ఆయన అన్నారు. అదే సమయంలో, ప్రస్తుతం నిర్మాణం పూర్తిచేసుకుని అందుబాటులోకి వస్తున్న గృహ సముదాయాల ప్రత్యేక ఫుటేజీని కూడా ప్రసారం చేశారని ప్రస్తావించారు. ఈ ప్రత్యేక కథనాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించాలని ఆయన సూచించారు.

# మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ... ఇద్దరు మావోలు అరెస్ట్

### దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీ మెంబర్ సాల్మన్, ఆయన భార్య అరెస్ట్

### అచ్చంపేటకు వచ్చిన మావోయిస్టు దంపతులు

### అరెస్ట్ చేసిన నాగర్ కర్నూలు పోలీసులు



ఇప్పటికే వరుస ఎన్ కౌంటర్లు, లొంగుబాట్లతో భారీగా దెబ్బతిన్న మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీ దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ మెంబర్, మిలిటరీ ఇన్ స్ట్రక్టర్ మీసాల సాల్మన్ అలియాస్ సంతోశ్ నాగరాజు, డీవీసీఎం అయిన ఆయన భార్యను నాగర్ కర్నూలు పోలీసులు అరెస్ట్ చేశారు. అచ్చంపేటకు వచ్చిన వీరు... మావోయిస్టు ఫ్రంట్ సంస్థల నేతల సాయంతో మావోయిస్టు కార్యకలాపాలను తిరిగి పునరుద్ధరించేందుకు ప్రయత్నిస్తుండగా పోలీసులు అరెస్ట్ చేశారు. వీరితో పాటు మహబూబ్ నగర్, నల్లమల ప్రాంతాల్లో మావోయిస్టులకు సహకరిస్తూ, వారికి ఆశ్రయం కల్పిస్తున్న మరో ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో సివిల్ లిబర్టీస్ కమిటీ జాయింట్ సెక్రటరీ జక్క బాలయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ కో-కన్వీనర్ ఎడ్ల అంబయ్య, మంశెట్టి యాదయ్య ఉన్నారు. ఎర్టిగా కారులో మన్ననూరు నుంచి అచ్చంపేటకు వెళుతున్న సమయంలో వీరిని అరెస్ట్ చేసినట్టు పోలీసులు తెలిపారు.



# కేంద్ర మంత్రితో సిఎం భేటీ

**అమరావతి జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘవాల్‌తో సిఎం చంద్రబాబు శనివారం రాత్రి గన్నవరం విమానాశ్రయంలో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్రానికి సంబంధించిన వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యమంత్రితోపాటు భేటీ అయిన వారిలో వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్? మాధవ్?, అనకాపల్లి ఎంపి సిఎం రమేష్? ఉన్నారు.





# క్రెడిట్ చోరీ అంటున్న వారికి ఏం క్రెడిట్ ఉంది?





97.26 శాతం ఇళ్ల నుంచి డోర్ టు డోర్ వేస్ట్ కలెక్షన్ చేస్తుండగా, అన్ని పంచాయతీల్లో వ్యర్థాల సేకరణ జరుగుతోంది. 62 శాతం ఇళ్లకు వెళ్లి చెత్తను సేకరిస్తున్నారు. ఈ మార్చి నాటికి పంచాయతీలు, పట్టణాల్లో 100 ఇళ్ల నుంచి డోర్ టు డోర్ కలెక్షన్ ఉంటుంది. వచ్చే నెలలో కర్నూలు, రాజమండ్రి, కడప, నెల్లూరులో 4 వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లను పీపీపీ మోడల్?లో చేపడుతున్నాం. రెండేళ్లలో ఇవి ఉత్పత్తి మొదలు పెడతాయి. విజయవాడ, తిరుపతికి కూడా వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్ల ప్రతిపాదనలు ఉన్నాయి. ఇవి కార్యరూపం దాల్చితే ప్రజలకు డంపింగ్ యార్డ్ సమస్య ఉండదు. కాలుష్యం కూడా తగ్గుతుంది. సంపద తయారీ కేంద్రాలను 10,790 వరకు ఏర్పాటు చేశాం. స్వయం సహాయ సంఘాల భాగస్వామ్యంతో కంపోస్ట్ తయారవుతోంది. దాన్ని రైతులకు సరఫరా చేస్తాం. స్వచ్ఛ రథాలతో మీ ఇళ్లలోని డ్రై వేస్ట్, ప్లాస్టిక్, కాగితాలు వంటివి తీసుకుని నిత్యావసరాలు ఇస్తున్నాం. ఇప్పటివరకు 30 స్వచ్ఛరథాలు ఉన్నాయి. మరో 70 మార్చి నాటికి ప్రవేశ పెడతామని ముఖ్యమంత్రి తెలిపారు.

**ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీ**

ప్రజలందరి సహకారంతో ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా ఏపీని తయారుచేయాలని సంకల్పించాం. 2018లోనే ఓడీఎఫ్ రాష్ట్రంగా ఏపీని నిలిపాం. ఇప్పుడు ఓడీఎఫ్ ప్లస్? రాష్ట్రంగా ఈ మార్చికి తీర్చిదిద్దుతాం. రాష్ట్ర సచివాలయంతో సహా 17 పట్టణ, నగరపాలక సంస్థల కార్యాలయాలు ఇప్పుడు పూర్తిగా ప్లాస్టిక్ వినియోగాన్ని నిలిపేశాయి. ఈ ఘనత సాధించిన విశాఖ, విజయవాడ, తిరుపతి, కాకినాడ, రాజమండ్రి, పాలకొండ, రాజాం, బొబ్బిలి, సత్తెన్నపల్లి, కుప్పం, చిత్తూరు, మార్కాపురం, సాలూరు, నరసరావుపేట, చిలకలూరిపేట, పుంగనూరు, పలమనేరు మున్సిపల్ కార్యాలయాలను అభినందిస్తున్నాను. ఐటీసీ సంస్థ భాగస్వామ్యంతో వెల్ బీయింగ్ అవుట్ అఫ్ వేస్ట్ అనే కార్యక్రమం కింద పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలు చేపట్టాం. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల్లో పరిశుభ్రత, క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యంగా ముస్తాబు కార్యక్రమం అమలు చేస్తున్నాం. ఈ-వేస్ట్ కలెక్షన్ పాయింట్లు ఏర్పాటుచేసి 47 పట్టణ ప్రాంతాల నుంచి 30 టన్నుల ఈ-వేస్ట్ ఇప్పటి వరకు సేకరించాం. 13 నగరాల్లో రోడ్లు శుభ్రం చేసేందుకు ప్రత్యేకంగా 71 భారీ సర్వీసింగ్ మిషిన్లు వినియోగిస్తున్నాం. రోజుకు 108 మిలియన్ లీటర్ల మురుగు నీటి శుద్ధి కోసం 20 పట్టణ ప్రాంతాల్లో 33 ప్లాంట్లు చేపడుతున్నాం. త్వరలో మరో 82 ప్లాంట్లను రాష్ట్రంలో ఏర్పాటు చేస్తాం. పుత్తూరు, నగరిలో నూటికి నూరు శాతం డ్రైన్స్ పూర్తి చేస్తాం. 111 గ్రామీణ ప్రాంతాల్లో మ్యాజిక్ డ్రెయిన్ల నిర్మాణం జరుగుతోంది. 4 ఏళ్లలో 26 వేల కి.మీ. మ్యాజిక్ డ్రెయిన్లను గ్రామాల్లో నిర్మించి మురుగు నీటి సమస్యను పరిష్కరిస్తాం. రాష్ట్రంలో హోమ్ కంపోస్టింగ్, కిచెన్ గార్డెన్లు, టెర్రస్ గార్డెన్ల సంఖ్య పెరిగింది. వీటిని 2026 మార్చి నాటికి 10 లక్షల కుటుంబాలు ఆర్గానిక్ వేస్ట్ మేనేజ్మెంట్ ఆచరించేలా ప్రోత్సహిస్తాం. సర్క్యులర్ ఎకానమీలో దేశానికి ఏపీ చూపుతోందని ముఖ్యమంత్రి తెలిపారు.

**రాక్షస పాలన నుంచి రాష్ట్రానికి విముక్తి**

గత ఐదేళ్లలో రాక్షస పాలన వల్ల రాష్ట్రం అతలాకుతలమైంది. ప్రజలకు మాట్లాడే స్వేచ్ఛ కూడా లేకుండా చేశారు. నన్ను అక్రమంగా అరెస్ట్ చేశారు. టీడీపీ, బీజేపీ, జనసేన కూటమిగా ఏర్పడి ఎన్నికలకు వెళ్లాం. 94 శాతం స్ట్రైక్ రేటుతో విజయం సాధించాం. గత పాలనలో అమరావతిపై మూడు ముక్కలాట ఆడారు. స్మశానం, ఎడారి అన్నారు. ఇప్పుడూ ప్రెస్ మీట్లు పెట్టి క్రెడిట్ చోరీ చేశామని పచ్చి అబద్ధాలు చెబుతున్నారు. రాజధానిపై విషం చిమ్ముతున్నారు. నాపై నమ్మకంతో 29 వేల మంది రైతులు 33 వేలు ఎకరాల భూమి రాజధాని కోసం ఇచ్చారు. ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి ఆగదు. ఆనాడు సైబరాబాద్ నగరాన్ని నిర్మించాను. నేడు అమరావతి నగరాన్ని నిర్మించే అవకాశం ప్రజలు ఇచ్చారు. ప్రపంచం మెచ్చే రాజధానిగా అమరావతిని తయారుచేస్తాం. ఇచ్చిన మాట ప్రకారం సూపర్ సిక్స్ సూపర్ హిట్ చేశాం. పేదల సేవలో, తల్లికి వందనం, స్త్రీ శక్తి, దీపం 2, అన్నదాత సుఖీభవ వంటి ఎన్నో పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నాం. 18 నెలల్లో రూ. 20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చాం. దేశంలో 25 శాతం పెట్టుబడులు మన రాష్ట్రానికే రావడం ఎన్డీఏ ప్రభుత్వ సమర్థత పాలనకు నిదర్శనమని ముఖ్యమంత్రి అన్నారు.

**ప్రజల భూమికి భద్రత కల్పించాం**

భూమి అంటే ప్రజలు సెంటిమెంట్. అలాంటి భూమికి గత ప్రభుత్వంలో భద్రత లేకుండా చేశారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్?తో, 22 ఏ అక్రమాలతో ప్రజలతో వికృత క్రీడ ఆడారు. సర్వే రాళ్లు, పాస్ పుస్తకాలపై ఫొటోలు వేసుకోవడం కోసం రూ. 700 కోట్ల ప్రజాధనం దుర్వినియోగం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక భూ సమస్యలు పరిష్కరించాం. రాజ ముద్రతో ప్రజల ఆస్తులకు భద్రత కల్పించేలా పట్టా దారు పాసు పుస్తకాలు ఇస్తున్నాం. గత ప్రభుత్వంలో రూ.32 వేల విద్యుత్ ఛార్జీల భారం ప్రజలపై మోపారు. రూ.1.20 లక్షల కోట్లు అప్పులు పెట్టారు. రూ.4,600 కోట్ల ట్రూప్ అఫ్ ఛార్జీలు వేస్తే వాటిని ప్రభుత్వమే భరిస్తోంది. భవిష్యత్ లో కరెంట్ ఛార్జీలు పెంచమని హామీ ఇస్తున్నాను. యూనిట్ కి 39 పైసలు ఖర్చు తగ్గించాం. మూడేళ్లలో కరెంటు కొనుగోలు ధరను కూడా గణనీయంగా తగ్గిస్తాం. గత ప్రభుత్వం ఇరిగేషన్ వ్యవస్థను సర్వ నాశనం చేసింది. ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదు. సీమను రాళ్ల సీమగా మార్చారు. గత ప్రభుత్వంలో కేంద్ర నిధులను పక్కదారి పట్టించారు. కేంద్ర పథకాలను నిర్వీర్యం చేశారు. జల జీవన్ మిషన్ లో రూ. లక్ష కోట్లు వాడుకునే అవకాశం ఉన్నా అసమర్థతతో వదిలేశారు. రాష్ట్రమంతా గంజాయిని ప్రోత్సహించి యువత భవిష్యత్ ను నాశనం చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఈగల్ వ్యవస్థతో గంజాయిపై ఉక్కుపాదం మోపాము. గత పాలనలో ప్రభుత్వ ఉద్యోగులకు పెట్టిన బకాయిలను కూటమి అధికారంలోకి రాగానే విడతల వారీగా చెల్లించాం. అన్న క్యాంటీన్ల ద్వారా పేదల ఆకలి తీరుస్తున్నాం. తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కూడా కల్తీ చేసిన వారిని ఏం చేయాలి? పోలవరం డయాఫ్రమ్ వాల్ ను గోదావరిలో కలిపేశారు. 2027 నాటికి పోలవరం పూర్తిచేస్తాం. గోదావరి జలాలు సీమకు వస్తే నీటి సమస్య ఉండదు. తాత్కాలిక ప్రయోజనాల కోసం చెడు వ్యక్తులను ప్రోత్సహిస్తే సమాజానికి హాని జరుగుతుంది. నేను రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి త్వరలో 50 ఏళ్లు పూర్తవుతోంది. క్రమశిక్షణతో, విలువలతో కూడిన రాజకీయమే చేస్తున్నా అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు.

**కుప్పం తరహాలో నగరి అభివృద్ధి**

నగరి నియోజకవర్గం తెలుగుదేశానికి కంచుకోట. నా మిత్రుడు గాలి ముద్దుకృష్ణమ నాయుడు అనునిత్యం నగరి ప్రజల కోసం తపించేవారు. నగరిలో ఆ ఐదేళ్లూ అభివృద్ధి అంటే తెలియదు. ఇప్పుడు మంచి రోజులు మొదలయ్యాయి. 2029 ఎన్నికల నాటికి నగరికి కృష్ణా జలాలు తీసుకొచ్చే బాధ్యత నాది. అలాగే ఇక్కడి ప్రజలు వలసలు వెళ్లకుండా పరిశ్రమలు తీసుకొస్తాం. కుప్పం తరహాలో నగరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు హామీ ఇచ్చారు. అనంతరం ప్రజావేదిక సభలో పీ4 కార్యక్రమంలో భాగంగా బంగారు కుటుంబాలను ఆదుకునేందుకు వచ్చిన మార్గదర్శులను సీఎం సన్మానించారు. పేదల అభ్యున్నతి కోసం చేపట్టిన ఈ కార్యక్రమానికి భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, స్థానిక శాసనసభ్యుడు గాలి భాను ప్రకాశ్ నాయుడు, ఎంపీ డి.ప్రసాదరావు తదితర నేతలు హాజరయ్యారు.

## భారత్ సంస్కరణల ఎక్స్‌ప్రెస్‌గా ఎదుగుతోంది..

పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశం సంస్కరణల దిశగా ముందుకు సాగుతోందని, ఇందుకోసం వివిధ దేశాలతో వాణిజ్య, మొబిలిటీ రంగాల్లో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని తెలిపారు. తద్వారా భారతీయ యువతకు ప్రభుత్వం అనేక అవకాశాలను సృష్టిస్తోందని ఆయన అన్నారు. యువతకు ఉద్యోగం లక్ష్యంగా ప్రారంభమైన రోజ్?గార్ మేళా కార్యక్రమం ఇప్పుడు ఒక సంస్థగా రూపాంతరం చెందిందని అన్నారు. రోజ్?గార్ వేదికగా దేశంలోని లక్షలాది మంది ఉద్యోగాలు పొందారని ఆయన వెల్లడించారు. యువతకు సరైన, సమగ్ర అవకాశాలు కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అందుకు తమ ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తోందని చెప్పారు. వివిధ దేశాలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామని, దీని ద్వారా దేశ, విదేశాల్లో ఉన్న భారతీయ యువతకు విస్తృత అవకాశాలు లభిస్తాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు.

## విద్యుత్ ఛార్జీలు పెంచేది లేదు: చంద్రబాబు

విమర్శించారు. ఆ కాలంలో దాదాపు రూ.32 వేల కోట్ల వరకు విద్యుత్ ఛార్జీలు పెంచారని గుర్తుచేశారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలకు ఊరట కలిగించే నిర్ణయాలు తీసుకుంటోందని అన్నారు. విద్యుత్ రంగంలో పారదర్శకత, ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు స్పష్టం చేశారు. ఈ ప్రకటనతో రాష్ట్రవ్యాప్తంగా గృహ వినియోగదారులు, పరిశ్రమలకు పెద్ద ఊరట లభించనుంది.

## బ్లోఅవుట్ బాధితులకు రూ.10 వేల ఆర్థికసాయం

గుబ్బలపాలెం, లక్కవరం, చింతలపల్లి గ్రామాలకు చెందిన మొత్తం 6,300 కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.10,000 చొప్పున ఆర్థికసాయం అందించనున్నట్లు ఓఎన్జీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శాంతందాస్ వెల్లడించారు. ఈ సహాయం ఫిబ్రవరి నెల మొదటి వారంలోనే పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.

## నేడు పలు జిల్లాల్లో వర్షాలు

తెలిపారు. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ముఖ్యంగా లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. రైతులు కూడా వాతావరణ సూచనలను గమనిస్తూ వ్యవసాయ పనులు చేపట్టాలని తెలిపారు. అవసరం లేని ప్రయాణాలను తగ్గించాలని, వర్ష సమయంలో రోడ్లపై జాగ్రత్తగా ప్రయాణించాలని ూూరాణపీూ సూచించింది.రాబోయే గంటల్లో వర్షాల తీవ్రతపై మరిన్ని అప్డేట్లు విడుదల చేస్తామని అధికారులు వెల్లడించారు.

## తొలిసారి అమరావతి రాజధానిలో 77 వ గణతంత్ర దినోత్సవాలకు సర్వం సిద్ధం

ఏరియాలో తొలిసారిగా ఆహ్లాదకర వాతావరణంలో భారీ ఏర్పాట్లు చేశారు. పచ్చదనం, విశాల ప్రాంగణాలు, అత్యుత్తమ మౌలిక వసతులతో ఆ ప్రాంతం వేడుకలకు మరింత శోభనిచ్చి, పాల్గొన్న వారందరికీ మరిచిపోలేని అనుభూతిని కలిగించనుంది. 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జనవరి 26 సోమవారం ఉదయం నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సర్వం సిద్ధం చేసింది. గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ అహ్మద్, అతిధిలుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రులు, గౌరవ హైకోర్టు న్యాయాధిపతులు, రాజధానికి భూములిచ్చిన రైతులు హాజరుకానున్నారు. శనివారం ఉదయం 77 వ గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్ ను ఘనంగా నిర్వహించారు. పరేడ్ రిహార్సల్ కు రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, సాధారణ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జే. శ్యామలరావు హాజరై పరేడ్ ను పరిశీలించారు.. జంగారెడ్డి గూడెం ఏపీఎస్పీ పరేడ్ కమాండర్ ఆర్. సుస్మిత నుంచి డీజీపీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. ముందుగా ఇండియన్ ఆర్మీ నాయిబ్ సుబేదార్ ఎల్.కే. ప్రసాద్, కర్నూలు ఏపీఎస్పీ రెండవ బెటాలియన్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ జీవీ రామి రెడ్డి, సీఆర్పీఎఫ్ రిజర్వ్ ఇన్ స్పెక్టర్ చెన్వీర్ గౌడ, కేరళ ఆర్మ్ డ్ పోలీస్ సీవీ జన్ సాన్, విశాఖపట్టణం ఏపీఎస్పీ 16 వ బెటాలియన్ కు ఎస్వీ రమణ, ఏపీ బ్రాస్ బాండ్ లో ఏపీఎస్పీ 11 వ బెటాలియన్ కు చెందిన టీవీ. రమణ, ఏపీఎస్పీ 6 వ బెటాలియన్ కు చెందిన ఎస్. శ్రీనివాసులు, ఇండియన్ ఆర్మీ పైప్ బాండ్ కు సుబేదార్ మొహంతీ, జీవీ సుబ్బారావు, ఎన్.సీ.సీ. బాయ్స్ కు జయంత్ వర్లోత్, ఎన్.సీ.సీ. గర్ల్స్ కు రేవతి, ఏపీ సోషల్ వెల్ఫేర్ కు కే. సునీత్ కుమార్, భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ కు ఏపీ మోడల్ స్కూల్, పాణ్యం కు చెందిన వై. ఇషాక్ రాజు, యూత్ రెడ్ క్రాస్ కు పి. సాయి రోహిత్ లు కమాండర్ లుగా వ్యవహరించారు. వివిధ కంటింజెంట్స్ పరేడ్ లో ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ కవాతు ప్రదర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై వివిధ శాఖలకు చెందిన 22 శకటాలను ప్రదర్శించారు.. వీటిలో వందేమాతరం కు 150 వసంతాలు ఇతివృత్తంగా సాంస్కృతిక శాఖ, పది సూత్రాల మిషన్ కింద పేదరికం లేని సమాజం (ero Poverty) ఇతివృత్తంతో ప్రణాళికా శాఖ, సెర్ప్ (SERP) శాఖ లు, జనాభా నిర్వహణ, మానవ వనరుల అభివృద్ధి ఇతివృత్తంతో ఆరోగ్య, కుటుంబ సంక్షేమం, వైద్య విద్యా శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ లు, నైపుణ్యం, ఉపాధి ఇతివృత్తంతో స్కిల్ డెవలప్ మెంట్ కార్పొరేషన్, పాఠశాల విద్యా శాఖ, పరిశ్రమల శాఖ, పర్యాటక శాఖ లు, నీటి భద్రత ఇతివృత్తంతో జలవనరుల అభివృద్ధి శాఖ, మైక్రో ఇరిగేషన్, అటవీ శాఖ లు, రైతు-వ్యవసాయ సాంకేతికత తో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ లు, ప్రపంచ ఉత్తమ లాజిస్టిక్స్ అంశంతో మౌలిక వసతులు ఉ పెట్టుబడులు, సముద్ర మరియు వైమానిక రంగాలు, సీఆర్డీఏ లు, వ్యయ అత్యుత్తమీకరణ (ఖర్చుతగ్గింపు) -- శక్తి, ఇంధనం ఇతివృత్తంతో నెడ్కాప్ (ఇంధనం), ఉత్పత్తి పరిపూర్ణత , చేనేత, జౌళి శాఖ, ఉద్యానవన శాఖ లు, స్వచ్ఛ ఆంధ్ర పురపాలక ఉ పట్టణాభివృద్ధి శాఖ (స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్), పంచాయతీరాజ్ ఉ గ్రామీణాభివృద్ధి శాఖ లు, జీవితంలోని అన్ని రంగాల్లో లోతైన సాంకేతికత - ఇతివృత్తంతో ఆర్టీజీఎస్ శాఖల శకటాలను రూపొందించారు. పరేడ్ ఫుల్ డ్రెస్ రిహార్సల్స్ లో గుంటూరు జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఆశుతోష్ శ్రీవాస్తవ, పోలీస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు..

## కిటకిటలాడుతున్న తిరుమల..

కలియుగ దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కొలువుదీరిన పుణ్యక్షేత్రం తిరుమల భక్తులతో కిటకిటలాడుతోంది. స్వామి వారి దర్శనం కోసం భక్తులు పోటెత్తుతున్నారు. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులతో తిరుమల జనసంద్రంగా మారింది. కొండపై ఉన్న అన్ని కంపార్టుమెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు 24 గంటల్లో సర్వదర్శనం అవుతుందని టీటీడీ అధికారులు తెలిపారు. మరోవైపు, స్వామి వారిని నిన్న 69,726 మంది భక్తులు దర్శించుకున్నారు. మొత్తం 27,832 మంది తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించుకున్న కానుకల వల్ల రూ. 4.12 కోట్ల హుండీ ఆదాయం వచ్చింది.

తెలుగురాష్ట్రం దినపత్రిక

# జనరల్ న్యూస్

https://epaper.teluguraastram.com

అమలాపురం
జనవరి 25
ఆదివారం 2026



## సంపాదకీయం


# ఆదివాసులకు అనాదిగా అన్యాయమే?

ఆదివాసుల సంక్షేమం, అభ్యున్నతే ధ్యేయంగా పనిచేస్తున్నామని వేలాది కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నామని ఒకపక్క నేతలు గొప్పలు చెప్పు కుంటున్నా, మరొకపక్క కనీస సదుపాయాలులేక అర్థాకలితో అల్లాడుతున్న లక్షలాది మంది గిరిపుత్రుల బాధలు వర్ణనాతీతం. వైద్య సదుపాయం మాట అటుంచి కడుపునిండా తిండిలేక పౌషకాహారం లోపించి, గిరిపుత్రు లు (ూాంఅఝుంఅం) అనేక వ్యాధులతోపాటు అంధులుగా మారుతున్నారనే వార్తలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. భావిభారత పౌరు లుగా ఎదగాల్సిన దేశవ్యాప్తంగా లక్షలాది మంది గిరిజన బాలబాలికలకు గ్లోకోమా, కెటరాక్ట్, విటమిన్ ఎ లోపంతో అంధులుగా మారే అవకాశాలున్నాయని సమాచారం ఆవేదన కలిగిస్తున్నది. సర్వేంద్రియాల్లో కళ్లు అత్యంత ప్రధాన మైనవి. అవే మూసుకుపోయి క్రమేపీ అంధత్వం ప్రాపిస్తే ఆ వ్యక్తితోపాటు కుటుంబ పరిస్థితి ఎంతదారుణంగా ఉంటుందో ఊహించుకోవచ్చు.

అవిద్య, అజ్ఞానం, మూఢత్వం, దారిద్ర్యం, ప్రకృతితోపాటు తోటి మానవుడి దోపిడీతో గిరిజన ప్రాంతాలు నేటికీ అతలాకుతలం అవుతున్నాయి. గిరిజనులకు ప్రత్యేక ప్యాకేజీలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు కేటాయిస్తున్న కోట్లాది నిధుల్లో నాలుగోవంతు కూడా వారికి చేరడంలేదనే ఆరోపణలను తోసిపుచ్చలేం. స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు కావస్తున్నా వారి కోసం ప్రత్యేకంగా సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థలు (ఐటిడిఏ) ఏర్పాటు చేసినా ఆశించిన ప్రయోజనాలు చేకూరడం లేదు. ఇప్పటికే దేశవ్యాప్తంగా వేలాది మంది ఆది వాసులకు రహదారి సౌకర్యం లేదు. నడవడానికి కూడా సరైన బాటలు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయి. బస్సు ఎక్కనివారే కాదు, చూడనివారు కూడా ఉన్నారంటే ఆశ్చర్యపోవాల్సిన పనిలేదు. అన్నింటికంటే ముఖ్యంగా విద్య, వైద్యం విషయంలో ఆ ప్రాంతాలు నిర్లక్ష్యానికి గురయ్యాయని చెప్పొచ్చు. ప్రధానంగా సీజన్ మారినప్పు డల్లావారిపై విషజ్వరాలు విజృంభించడం ఎందరో అమా యకులు అసువులు బాయడం ప్రతియేటా సర్వసాధారణ మైపోయింది. భారతదేశంలో ఏడువందల ఐదు విభిన్న తెగలకు చెందిన దాదాపు పదకొండు కోట్ల మంది వరకు గిరిజనులు ఉన్నారని దశాబ్దం క్రితం వెల్లడించిన అంచ నాలు చెబుతున్నాయి. ఆరోగ్యం, పౌష్టికాహారం లాంటి కనీస మౌలిక వసతుల్లో కూడా ఆయా వర్గాలు వెనుక బడే ఉన్నాయి. ఆదివాసుల ఆరోగ్యపరిస్థితి అధ్యయనం చేయడానికి కేంద్రం పన్నెండేళ్లక్రితం ప్రముఖ గ్రామీణ ఆరోగ్యరంగ నిపుణులు అభయ్బంగ్ నేతృత్వంలో కమి టీని నియమించింది. ఆ కమిటీ దేశవ్యాప్తంగా అనేక ఆదివాసుల ప్రాంతాలు పర్యటించి అధ్యయనం అనం తరం 2018లో నివేదికను సమర్పించింది. మలేరియా కేసులు అత్యధికంగా ముప్పై శాతంపైగా ఆదివాసీ ప్రాంతా ల్లో వెలుగు చూస్తున్నాయని ప్రతి నలుగురు గిరిజనుల్లో ఒకరు అధిక రక్తపోటుతో బాధపడుతున్నారని స్పష్టం చేసింది. గిరిజనులు అనారోగ్యానికి మూలకారణమైన పొగాకు వినియోగం రానురాను పెరిగిపోతుండడం ఆందో ళన కలిగిస్తున్నది. పదిహేను నుంచి యాభైనాలుగేళ్ల ఆది వాసుల్లో పొగాకు అధికం అవ్వడం కారణంగా క్షయతో పాటు ఇతర వ్యాధులు ప్రబలిపోతున్నాయని ఆ నివేదిక స్పష్టం చేసింది. మరోవైపు ఐదేళ్లలోపు ఆదివాసీ (ూాంఅఝుంఅం)చిన్నా రుల్లో నలభైశాతం సరైన పౌష్టికాహరం కొరవడి గిడస బారిపోతున్నారని పదహారు శాతం పిల్లల్లో ఈ సమస్య మరింత తీవ్రంగా ఉందని యునిసెఫ్ గతంలో తేల్చి చె ప్పింది. భారతదేశంలో మొత్తం గిరిజనుల్లో ఎనభైమూడు శాతం మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, చత్తీస్గఢ్, ఆంధ్ర ప్రదేశ్, రాజస్థాన్, గుజరాత్, పశ్చిమబెంగాల్, కర్ణాటక, జకార్ఖండ్, తదితర రాష్ట్రాల్లో ఉన్నారు. ఈశాన్య రాష్ట్రాలు జమ్మూకాశ్మీర్, బీహార్తో పాటు తమిళనాడులో 15.3శాతం ఆదివాసులు నివసిస్తున్నారు. వీరి అవసరాలకుతగ్గట్టుగా నేటికీ వైద్య సౌకర్యాలు లేవనే చెప్పొచ్చు. ఇతర విషయాలు ఎలాఉన్నా గిరిజనుల విషయంలో వైద్యసేవలను నిర్లక్ష్యం చేయడం క్షమార్హం కాదు. వైద్యం, విద్య విషయంలో ప్రత్యే కించివారికి కేటాయించిన నిధులు వారికే అందేలా చూడ డంలో ప్రభుత్వాలు ఘోరంగా విఫలమవుతున్నాయి. గిరి జనుల కోసం కేటాయించిన నిధులు దారిమళ్లించి ఇతర ప్రాంతాలకు తరలించడం పరిపాటిగా జరుగుతున్నది. అయితే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్కు సంబంధించి 1970లో సాంఘిక సంక్షేమశాఖనుంచి విడదీసి ప్రత్యేకంగా గిరిజన సంక్షేమ శాఖను ఏర్పాటు చేశారు. ఆదిలాబాద్ జిల్లాకు చెందిన కొట్నాక భీమ్రావును తొలిగిరిజన సంక్షేమ శాఖ మంత్రిగా నియమించారు. ఆయన మంత్రిగా పదవీ బాధ్య తలు చేపట్టగానే ఎంతోకాలంగా మూలపడి ఉన్న హేమం డర్ఫ్ నివేదికను బయటకుతీసి ఆ సిఫారసులను అమలు చేసేందుకు నడుం బిగించారు. ఆనాడే గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ఐటిడిఏ ఏర్పాటుకు నాంది పలికారు. వంద లాది కోట్లరూపాయలు కేటాయించి గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్య కేంద్రాలకు భవనాలు నిర్మించి డాక్టర్లను కింది స్థాయి ఉద్యోగులను నియమించారు. కానీ వారిని అక్క డికి పంపడంలో విఫలమవుతున్నారు. దీనికితోడు ఆ ప్రాం తాల్లో సరఫరా అవుతున్న మందులు నాసిరకం కావడం తో రోగాలు తగ్గక నమ్మకం సన్నగిల్లి గిరిజనులు నాటు వైద్యం వైపు మొగ్గుచూపుతున్నారు. పసర్లు, వేర్లతో వచ్చీ రాని వైద్యం చేసుకొని ఆరోగ్యాన్ని చెడగొట్టుకుంటున్నారు. ఇప్పటికైనా రాజకీయాలకు అతీతంగా నేతలు వారి అభ్యు న్నతికి పాటుపడాలి. ముఖ్యంగా విద్య, వైద్యం వంటి. కనీస సదుపాయాలను అందించాల్సిన బాధ్యత నేతలపై ఉంది. దీనిని విస్మరిస్తే చరిత్ర క్షమించదు.


# కోనసీమలో విలేఖరుల.. గలీజ్ దందా..?

- జర్నలిజం ముసుగులో అక్రమ వసూళ్లు - పేకాట, కోడిపందాల నిర్వాహకులతో కుమ్మక్కు..?
- నిజాయితీ జర్నలిస్టుల ప్రతిష్ఠకు మచ్చ తెస్తున్న కొందరు బ్లాక్ మెయిలర్లు.!!




**కోనసీమ జిల్లా జనవరి 24 (తెలుగురాష్ట్రం బ్యూరో)**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో కొందరు విలేఖరులు జర్నలిజాన్ని వృత్తిగా కాకుండా దందాగా మార్చేశారు. ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావాల్సిన పాత్రికేయులు, అక్రమాలకు అడ్డుకట్ట వేయాల్సిన ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులే ఈ రోజు అక్రమాలకు కంచుకోటలుగా మారుతున్నారు. జిల్లా కేంద్రం అమలాపురాన్ని కేంద్రంగా చేసుకుని ముగ్గురు వ్యక్తులు జర్నలిజం ముసుగులో భారీ స్థాయిలో వసూళ్లకు పాల్పడుతున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. సంక్రాంతి సంబరాల పేరుతో ఊరికో బరి, ఊరికో పేకాట శిబిరం ఏర్పాటు చేసిన నిర్వాహకులను టార్గెట్‌గా చేసుకుని భారీగా సొమ్ములు వసూలు చేసినట్లు సమాచారం. ప్రత్యేకంగా చెప్పుకోవాల్సిన అంశం ఏమిటంటే – – రాష్ట్రంలో నెంబర్ వన్ అని చెప్పుకునే ఓ ఛానల్ అమలాపురం ప్రతినిధి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని, ప్రక్క నియోజకవర్గం నుంచి దిగుమతి అయిన అదే ఛానల్‌కు చెందిన మరో విలేఖరి అమలాపురంలో హల్‌చల్ చేస్తూ సెటిల్‌మెంట్లకు తెరలేపినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆ ఛానల్ ప్రభుత్వానికి వ్యతిరేకమని చెప్పుకునే స్థితిలో ఉండి కూడా, తమ స్వప్రయోజనాల కోసం స్థానిక అధికార పార్టీ నేతల పంచన చేరి డీల్స్ నడిపిస్తున్నాడన్న విమర్శలు తీవ్రంగా ఉన్నాయి. ఇక మరో వైపు, ప్రభుత్వాన్ని మేమే నడుపుతున్నాం అన్న భ్రమలో ఉన్న మరో ఛానల్‌కు చెందిన విలేఖరి, ఇంకొక వ్యక్తిని తోడుగా వేసుకుని కోడిపందాలు, గుండాటలు, పేకాటల నిర్వాహకుల నుంచి లక్షల రూపాయల వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సంక్రాంతి కోడిపందాల సందర్భంగా ఒక్క బరి నిర్వాహకుడి నుంచి అక్షరాలా రెండు లక్షల రూపాయలు విలేఖరుల పేరుతో దండుకున్నారన్న విషయం జిల్లాలోని జర్నలిస్టు వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇది 50%, 90%, 10% తీరులో పంచుకొని మిగతాది తన ముఖ్య అనూయులకు ఇచ్చినట్లు ఎలక్ట్రానిక్ మీడియా వర్గంలో కోడై కూస్తుంది..! ఈ ఘటనలతో విసిగిపోయిన మిగిలిన నిజాయితీ విలేఖరులు, వీరి వ్యవహారాలపై బహిరంగంగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ‘వీరి పాపం పండే రోజు తప్పక వస్తుంది’ అని వ్యాఖ్యానిస్తున్నారు. అమలాపురంతోనే ఆగకుండా, ముమ్మిడివరం నియోజకవర్గంలో కూడా పరిస్థితి ఆందోళనకరంగా మారింది. సాటిలైట్ ఛానల్ విలేఖరులమంటూ పదిమంది ఒక ముఠాగా ఏర్పడి దందాలు చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ముఠాకు ప్రభుత్వ అనుకూల ఛానల్ ప్రతినిధే నాయకత్వం వహిస్తున్నాడని సమాచారం. అతని నేతృత్వంలో ఇటీవల కొమరగిరిలో ఏర్పాటు చేసిన పేకాట క్లబ్ నిర్వాహకులను బెదిరించి యాభై వేల రూపాయలు వసూలు చేసిన ఘటన ముమ్మిడివరంలో సంచలనంగా మారింది. ఈ తరహా అక్రమాలు ఇలాగే కొనసాగితే, నిజాయితీగా పనిచేసే జర్నలిస్టులు ‘మేము విలేఖరులం’ అని చెప్పుకోవడానికి కూడా సిగ్గుపడే పరిస్థితి వస్తుందని పలువురు సీనియర్ పాత్రికేయులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరి దందాల వల్ల మొత్తం జర్నలిజం వ్యవస్థపై మచ్చ పడుతోందని, ఇప్పటికైనా సంబంధిత యాజమాన్యాలు, ఉన్నతాధికారులు, మీడియా సంఘాలు స్పందించి ఇలాంటి బ్లాక్‌మెయిల్ జర్నలిజానికి చెక్ పెట్టాల్సిన అవసరం ఉందని వారు డిమాండ్ చేస్తున్నారు.



### ఎమ్మెల్యే ఆనందరావుపై బొమ్మి ఇజ్రాయిల్ చేసిన

# ఆరోపణలు అర్ధరహితం..

### కూటమి నేతల ధ్వజం



**అమలాపురం జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి)**

నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్యే శ్రీ అయితాబత్తుల ఆనందరావు గారిపై ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ చేసిన నిరాధారమైన ఆరోపణలను కూటమి నాయకులు తీవ్రంగా ఖండించారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే ఇజ్రాయిల్ ఇటువంటి అసత్య ప్రచారాలకు ఒడిగడుతున్నారని వారు మండిపడ్డారు. ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు గారిపై చేసిన నిరాధారమైన ఆరోపణలను తీవ్రంగా ఖండించిన ఉమ్మడి జిల్లా DCMS చైర్మన్ పెచ్చెట్టి చంద్రమౌళి, ఆముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఇసుకపట్ల రఘుబాబు, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ దెందుకూరి సత్తిబాబు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగు రైతు అధ్యక్షులు మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, జనసేన పార్టీ కౌన్సిలర్ ఏడిద శ్రీను, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ SC సెల్ ఉప అధ్యక్షులు పొలమూరి ధర్మ పాల్ తదితరులు. గత ప్రభుత్వ హయాంలో చేసిన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ఎదురుదాడి చేయడం హాస్యాస్పదం. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, సరైన సమయంలో బుద్ధి చెబుతారని హెచ్చరించారు.వ్యక్తిగత దూషణలు మాని, నియోజకవర్గ అభివృద్ధికి ఏమైనా సూచనలు ఉంటే ఇవ్వాలి కానీ, ఇలాంటి చౌకబారు విమర్శలు చేయడం వల్ల ఇజ్రాయిల్ తన స్థాయిని తగ్గించుకుంటున్నారని పేర్కొన్నారు.నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, ప్రజల్లో ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణను చూసి ఓర్వలేకనే ఈ విమర్శలు చేస్తున్నారు. “అయితాబత్తుల ఆనందరావు గారు నిత్యం ప్రజల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్నారు. ఆయనపై చేసే ఇటువంటి ఆరోపణలను అమలాపురం నియోజకవర్గ ప్రజలు ఎవరూ నమ్మరు. ఇకనైనా ఎమ్మెల్సీ గారు తన వైఖరి మార్చుకోకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.”

# సముద్ర తీరానికి కొట్టుకొచ్చిన 150 తాబేళ్లు

**వజ్రపుకొత్తూరు:** శ్రీకాకుళం జిల్లాలో సముద్ర తీరానికి ఆలివ్ రిడ్లే తాబేళ్ల కళేబరాలు కొట్టుకువచ్చాయి. వజ్రపుకొత్తూరు మండలం డోకులపాడు సముద్రతీరం వద్ద వీటిని గుర్తించారు. సుమారు 150 తాబేళ్లు కొట్టుకువచ్చాయి. చనిపోయిన తాబేళ్లను స్నేహ కళామండలి ఆధ్వర్యంలో పూడ్చివేశారు.



తెలుగురాష్ట్రం
దినపత్రిక

# ముళ్ళును ముళ్ళుతోనే తీయవచ్చు...







**తెలుగు రాష్ట్రం ప్రతినిధి తుని 24/01/2026**

ఖబద్దార్ వైసీపీ... కాని చట్టపరంగానే చర్యలు తమ కార్యకర్తల జోలికొస్తే తాట తీస్తా .. ఎమ్మెల్యే వైసీపీ హత్యాకాండను చూస్తూ ఊరుకునేదే లేదని,తమ కారయకర్తల జోలికి వస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రభుత్వ విఫ్ శ్రీమతి యనమల దివ్య వైసీపికీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు కోటనందూరు మండలం అల్లిపూడిలో మానవ మృగాళ్ళయిన వైసీపీ నేతల దాడిలో మృతి చెందిన లాలం బంగారయ్య, తల్లిదండ్రులను గాయపడిన చింతకాయల శ్రీరాం లను సీనియర్ నేతలు యనమల రాజేష్, గాడి రాజబాబు, పోతల సూరిబాబు అంకంరెడ్డి రమేష్,వెలగా వెంకట కృష్ణారావు,అల్లిపూడి నేతలు అంకంరెడ్డి బుల్లిబాబు రుత్తల శ్రీనివాస్ లతో కలిసి పరామర్శించి బంగారయ్యే కుటుంబానికి ఐదు లక్షలు, శ్రీరామ్ కు లక్ష రూపాయల నగదును శ్రీ మతి యనమల దివ్య గారు నగదును అందజేశారు.బంగారయ్య చిత్రపటానికి పూలమాలలతో నివాళి అర్పించిన ఆమె అనంతరం బంగారయ్య తల్లిదండ్రులను ఓదార్చారు అనంతరం మీడియాతో మాట్లాడిన శ్రీమతి యనమల దివ్య ప్రశాంతతకు మారుపేరయిన తుని నియోజకవర్గంలో హత్యా రాజకీయాలకు చోటే లేదని, గత ఎన్నికల్లో వైసీపీని ప్రజలు ఇంట్లో కూర్చోబెట్టిన వైకాపా నేతలు నేర సంస్కృతిని విడనాడలేదని ఇందుకు అల్లిపూడి ఘటనే సాక్ష్యమన్నారు.తాము కూడ ముళ్ళును ముళ్ళుతోనే తీసే సత్తా ఉందని అయితే టీడీపీ.శ్రేణులు చట్టాన్ని గౌరవించి ఉన్నారన్నారు ?బంగారయ్యను హత్య చేసిన నిందితులను నడిరోడ్లపై కోర్టుకు నడిపించారని భవిష్యత్తులో వైసీపీ శ్రేణులు బుద్ది మార్చుకోకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయన్నారు.ఇలాంటిహత్యలు పునరావృతం చేస్తే నేరగాళ్ళు నుండి వీధుల్లో ఈడ్పిస్తానన్నారు.బంగారయ్య హత్య సంఘటనను సీఎం నారా చంద్రబాబు నాయుడు గారు ,హోం మంత్రి వంగలపూడి అనిత గార్ల దృష్టికి తీసుకెళ్ళి దోషులను చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరానని తెలిపారు.ఎమ్మెల్యే యనమల దివ్య వెంట సీనియర్ నేతలు చింతంనీడి అబ్బాయి,యినుగంటి సత్యనారాయణ,మోతుకూరి వెంకటేష్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు,పెనుమచ్చ నాగేశ్వరరావు, గౌర్ల వీరబాబు పెరూరి కృష్ణ, కొల్లు సత్యనారాయణ నరహర శెట్టి సూర్య ప్రకాష్,తమరాన సత్యనారాయణ,అప్పన రమేష్,బంటుపల్లి అన్వేష్,షేక్ నావాబ్ జానీ, చిటికెల సత్యనారాయణ, గుడివాడ అప్పల నాయుడు,బోడపాటి సత్యనారాయణ,తమరాన రామకృష్ణ చిటికెల శ్రీనివాసరావు,సుర్ల బోడయ్య,జక్కాన రామునాయుడు, గజ్జి రాంబాబు, దండెం నాగు వరలక్ష్మీ,సుర్ల సావిత్రి,గంటా అమ్మాజీ ,పోతల రాంబాబు, తదితరులు పాల్గొన్నారు

# విద్యతో పాటు పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి






**తెలుగు రాష్ట్రం ప్రతినిధి తునిలి24/01/2026**

విద్యతో పాటు పరిశుభ్రతపై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలని ప్రభుత్వ విఫ్ తుని ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య గారు ఉద్బోధించారు.తొండంగి మండలం పీఈ చిన్నయ్య పాలెంలో ఆత్మ చైర్మెన్ నరహరిశెట్టి సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛ ఆంధ్ర.. స్వర్ణాంధ్ర కార్యక్రమానికి సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఆమె ముఖ్య అతిధిగా హాజరైయ్యారు.గ్రామాన్ని స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర నడిపిస్తున్న గ్రామపంచాయితీకి ప్రభుత్వం అందించిన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య గారు ప్రారంభించారు.ఆనంతరంప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన స్వచ్ఛ ఆంధ్ర,స్వర్ణాంధ్ర కార్యక్రమానికి విచ్చేసిన శ్రీమతి యనమల దివ్య గారు తొలుత సరస్వతి దేవి విగ్రహాన్ని పూలమాలలు వేసారు.అనంతరంవిద్యార్థుల ఎగ్జిబిషన్ స్టాల్స్ ను ప్రారంబించి వాటిని, సీనియర్ నేత యనమల రాజేష్, తొండంగి టీడీపీ అధ్యక్షుడు చొక్కా అప్పారావు, తుని మండల చింతంనీడిఅబ్బాయి, జిల్లా టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ కాలిబోయిన చంద్రరావు,కొయ్యా శ్రీను, ఆత్మ చైర్మెన్ నరహరిశెట్టి సూర్యప్రకాష్,వడ్డి రాంబాబు, ఎంపీడీవో సాయినవీన్ లతో కలిసి సందర్శించారు ?తడి చెత్త నుంచి పొడి చెత్త ను వేరు చేసే ప్రాజెక్టు అందరినీ ఆకట్టుకుంది.ఎమ్మెల్యే శ్రీమతి యనమల దివ్య గారు విద్యార్థుల ప్రతిభాపాటవాలను ప్రశంసించి ఉపాధ్యాయులు విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.అనంతరం విద్యార్థులు ప్రభుత్వ అధికారులతో కలిసి స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.గ్రామ? పరిసరాలపరిశుభ్రతకు కృషి చేస్తున్న పంచాయితీ కార్యదర్శి సూరిబాబు ను శ్రీమతి యనమల దివ్య గారు సత్కరించారు.ఈకార్యక్రమంలో గౌర్ల వీరబాబు కొల్లు సత్యనారాయణ పేరూరి కృష్ణ ములికి రామకృష్ణ, శ్రీను శంకరుడు, సింగర్లీ ఏసు, పసుపులేటి కామేశ్వరరావు, సికోలు చిన్ని, దార చిన్న, తంగేళ్ల శ్రీనివాస్, తోట వెంకటరమణ, పసుపులేటి సత్యనారాయణ, పసుపులేటి రామకృష్ణతో పాటు మండల నాయకులు చొక్కా కాశీ, యాదాల రామకృష్ణ, దూలం మురళి,కొయ్య కేశవ్, సూరిబాబు,యనమల బాల గోవిందు,బద్ది కొండబాబు, తదితరులు పాల్గొన్నారు

# ప్రజా అవసరాలను తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం కల్పించడమే ప్రజా దర్బార్ లక్ష్యం






**తెలుగు రాష్ట్రం ప్రతినిధి తుని 24/01/2026**

ప్రజా అవసరాలను తెలుసుకుని వాటికి సత్వర పరిష్కారం కల్పించడమే ప్రజా దర్బార్ లక్ష్యమని ప్రభుత్వ విఫ్ యనమల దివ్య అన్నారుకాకినాడ జిల్లా తుని మండలం రాజుపేట్లో మండల పార్టీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన జరిగిన ప్రజా దర్బార్ కు సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ఎమ్మెల్యే యనమల దివ్య హాజరైయ్యారు.ఇక్కడికి విచ్చేసిన ఎమ్మెల్యే దివ్యకు స్థానిక కూటమి నాయకులు ఘన స్వాగతం పలికారు.ఊరంతా వచ్చి మహిళలు ఎమ్మెల్యే యనమల దివ్య కు మంగళహారతులతో బ్రహ్మరథం పట్టారు.అనంతరంవివిధ శాఖల అధికారులతో ఆమె ప్రజా దర్బార్ ను నిర్వహించారు.ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే చాల ఆర్జీలను అక్కడికక్కడే పరిష్కరించారు.ప్రధాన సమస్యలకు సంబందించిన అందిన అర్జీలను శాఖాధిపతులకు అందజేసి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే ఉద్దేశించిన ప్రజాదర్బార్ పై ప్రజలకు నమ్మకం పెరిగిందన్నారు.ప్రజలకు జవాబుదారీగా అధికారులు పని చేస్తున్నారన్నారు.రాజుపేట్లో కోటి రూపాయల ఎన్ ఆర్జీఎస్ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు.గ్రామానికి అన్ని మౌళిక వసతులు కల్పిస్తామన్నారు అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామన్నారు ఈకార్యక్రమంలో ఎంపీపీ బొప్పన రాము గౌర్ల వీరబాబు కొల్లి సత్యనారాయణ వివిధ శాఖల అధికారులు మండల కూటమి నేతలు పాల్గొన్నారు



# జిజిహెచ్ సెక్యూరిటీ గార్డ్స్ సమస్యలు పరిష్కరించాలి

## -కార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ యాజమాన్యం కార్మికులతో చర్చలు చేయాలి




**కాకినాడ, జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):**

కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో సెక్యూరిటీ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో తల్లి పిల్ల విగ్రహం వద్ద నిరసనను తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడుతూ కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో పని చేస్తున్న సెక్యూరిటీ కాంట్రాక్ట్ కార్మికులకు కాంట్రాక్టు సంస్థగా కార్తికేయ సెక్యూరిటీ సర్వీస్ వారు బాధ్యత వహిస్తున్నారని వీరు గత సంవత్సరం జూన్ నెలలో కాంట్రాక్టు పొంది ఉన్నారని నాటి నుంచి కార్మికులకు పెరిగిన ధరలు కనుగొనంగా జీతాలు పెంచుతామని చెప్పి పెంచకుండా కాలయాపన చేస్తున్నారన్నారు. సెక్యూరిటీ కార్మికుల జీవో ప్రకారం 18600 రూపాయలు ఇవ్వవలసి ఉండగా కేవలం 12100 జీతం ఇస్తున్నారని ఇది చాలా దారుణం అన్నారు. గతం వరకు ఇచ్చిన క్యాజువల్ లీవులు కూడా ఈ కాంట్రాక్టర్ వారు బాధ్యత తీసుకున్న నాటి నుంచి కార్మికులకు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ప్రతి నెల ఏడవ తేదీలోపు జీతాలు చెల్లించాలని చట్టం చెబుతున్నా గాని కార్మికులకు 20, 25 తేదీల్లో జీతాలు చెల్లిస్తున్నారని దీనివల్ల కార్మికులు చాలా ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి తో పాటు రంగరాయ మెడికల్ కాలేజీలో కూడా పనిచేసే సెక్యూరిటీ కార్మికులకు వేతనాలు చెల్లించడంలో కూడా ఆలస్యం చేస్తున్నారని కొంతమందికి బకాయిలు కూడా తెలియజేశారు. కాంట్రాక్ట్ సంస్థ వారు వచ్చి కార్మికులతో చర్చలు చేసి సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు సిఐటియు నాయకులు ఫోన్ చేసి మాట్లాడినా వస్తామని చెప్తున్నారు గానీ వచ్చి సమస్య పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని అన్నారు. సెక్యూరిటీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కార్తికేయ సెక్యూరిటీ సర్వీసెస్ యాజమాన్యం తో పాటు గా ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి అధికారులు కూడా సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. లేనిపక్షంలో దశల వారి ఆందోళన చేస్తూ ఈ పోరాటాన్ని మరింత ఉధృతం చేయడానికి, సెక్యూరిటీ గార్డుల పోరాటానికి సిఐటియు అనుబంధ సంఘాలు అన్నిటిని మద్దతుగా నిలపడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు కాకినాడ నగర కోకన్వీనర్ పలివెల వీరబాబు, మేడిశెట్టి వెంకటరమణ, సెక్యూరిటీ గాడ్స్ యూనియన్ నాయకులు ధర్మ, భాగ్యలక్ష్మి, సోమరాజు, భాస్కరరావు, ఆదినారాయణ, ఎస్ దుర్గమ్మ, చిలకమ్మా, కుమారి, ఏ శ్రీను, అనిత, బాలరాజు, డి కామేశ్వరరావు, లోకేష్ బాబు, దీపక్, సిహెచ్ సత్యవేణి, దేవి, షఫీ తదితరులు పాల్గొన్నారు.

# బంజారా భజరంగీ బేరి క్యాలెండర్ ఆవిష్కరణ




**టీ.నర్సాపురం, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):**

బంజారా భజరంగీ భేరి సంఘం ఏలూరు జిల్లాలో బంజారాల చరిత్ర సంస్కృతి పరిరక్షణ కోసం విశేషంగా కృషి చేస్తున్నదని, మరుగున పడిపోతున్న బంజారాల పండుగలను, సంఘ సంస్కర్తలను, చారిత్రక పురుషులను వెలుగులోకి తీసుకువచ్చి బంజారా ప్రజల్లో స్ఫూర్తిని చైతన్యాన్ని తీసుకురావడానికి అనేక కార్యక్రమాలను చేయడం గొప్ప విషయం అని సొసైటీ చైర్మెన్ అడపా నాగరాజు అభినందించారు. సంఘ నాయకులు భూక్యా వేణుగోపాల్ నాయక్ మాట్లాడుతూ బంజారాలలో చైతన్యాన్ని తీసుకురావడం కోసం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఒక సాధనంగా మార్చుకుని బంజారాల ఆధ్యాత్మిక మరియు చారిత్రక పురుషులు హనుమాన్, సేవాలాల్ మహారాజ్, హాథీరాం బావాజీ, ఠాణు నాయక్, లోకా మసంద్ మొదలగు వారి ఛాయాచిత్రాలతో అందమైన క్యాలెండర్ ను జిల్లావ్యాప్తంగా ఉన్న ప్రతి తండాకు ప్రతి ఇంటికి అందిస్తున్నామని అన్నారు. క్యాలెండర్ 2026 ఆవిష్కరణ అనంతరం మండలంలోని రాజకీయ ప్రముఖులకు, మండల అధికారులకు, కార్యాలయాలకు అందజేశారు.ఈ కార్యక్రమంలో భూక్యా వాలి, సవరం సుబ్బారావు, సవరం రంగారావు, జరభల పూర్ణయ్య, ధరావత్ రవి, భూక్యా సత్యం, హసావత్ వెంకటేశ్వరరావు, జరభల హరి, జరభల బాలకృష్ణ, జరబల బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# పినపళ్ళలో ఉచిత మెగా వైద్య శిబిరం




**ఆలమూరు, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేకరి):**

పినపళ్ళ గ్రామంలో ఉమెన్ డెవలప్మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరంను తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు ఈదల సత్తిబాబు ప్రారంభించారు. ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్ పర్సన్, అసిస్టెంట్ గవర్నమెంట్ ఫీడర్ విద్యా ప్రసన్న, రాజమహేంద్రవరం శ్రీకర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్, గౌతమి నేత్రాలయం, డా.మోహన్ డయాబెటిస్, రమ దంత వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. పలువురికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత పేదలకు వైద్య సదుపాయం అందిస్తున్న ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ చైర్ పర్సన్ విద్యా ప్రసన్నను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగీత సుభాష్, వక్కపట్ల లచ్చిబాబు, ఈదల నల్ల బాబు, రామానుజుల శేషగిరిరావు, మనేపల్లి శీను, నామాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# భీష్మ ఏకాదశికి ముస్తాబైన జనార్ధన స్వామివారి రథం




**ఆలమూరు, జనవరి 23 (తెలుగురాష్ట్రం విలేకరి):** ఆలమూరు శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి కళ్యాణ మహోత్సవం, రథోత్సవానికి ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. అత్యంత ప్రఖ్యాతి చెందిన, భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే రథోత్సవం కావున అందుకు తగిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. నూతన రంగులతో అందంగా స్వామివారి రథాన్ని తీర్చిదిద్దారు. రథోత్సవానికి జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆలమూరు ఎంపీడీవో ఏ. రాజు పరిశీలించారు. కళ్యాణ మహోత్సవ, రథోత్సవాలకు ఆహ్వానం పలుకుతూ ఆలయ చైర్మన్ బైరిశెట్టి రాంబాబు, సభ్యులు ప్రముఖులందరికీ ఆహ్వాన పత్రికలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు అంగర భగవానాచార్యులు, ఖండవల్లి ప్రభాకరాచార్యులు, అంగర భగవాన్ ఆచార్యలు, అయినవిల్లి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో స్వచ్ఛ భారత్




**కాకినాడ, జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** జిల్లా పోలీస్ గ్రౌండ్స్ లో స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (ఏఆర్) ఎస్. శ్రీనివాస్ రావు, ఏఎస్పీ పాటిల్ దేవరాజ్ మనీష్, ఎస్బి డీఎస్పీ కెవివి సత్యనారాయణ, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ బిందు మాధవ్ మాట్లాడుతూ..స్వచ్ఛాంధ్ర -- స్వర్ణాంధ్ర" కార్యక్రమం ద్వారా మన చుట్టూ పరిశుభ్రమైన పరిసరాలు, హరిత వాతావరణం ఏర్పడితేనే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. ఈ రోజు మనం నాటిన ప్రతి మొక్క రేపటి తరాలకు ప్రాణవాయువుగా మారుతుందని, పోలీస్ శాఖ ప్రజల భద్రతతో పాటు పర్యావరణ పరిరక్షణలోనూ ముందుండాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను శుభ్రంగా ఉంచుతూ, మొక్కలు నాటి, వాటిని సంరక్షించాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు.అలాగే ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి, పర్యావరణహిత జీవనశైలిని అలవర్చుకుంటూ హరిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి పౌరుడు తనవంతు బాధ్యతగా సహకరించాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, సిబ్బంది కూడా మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు.

# సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా షష్టి కళ్యాణం



**మొగల్తూరు, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** మొగల్తూరు మండలం కేపీపాలెం నార్త్ పంచాయితీ పావురాలవారి మెరకన వెలసిన శ్రీశ్రీశ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయములో నెల షష్టి సందర్భంగా శనివారం ఉదయం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో కేపీపాలెం సౌత్ గ్రామానికి చెందిన అందే శ్రీనివాసరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులు స్వామివారి కల్యాణం అతి వైభవంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల భక్తులు భక్తిశ్రద్ధలతో కళ్యాణం తిలకించి స్వామిని దర్శించుకున్నారు. ఈ ఆలయంలో ప్రతి నెల షష్టికు కళ్యాణం, అన్న సమారాధన నిర్వహిస్తారు. ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళ్యాణం అనంతరం అన్న సమారాధన నిర్వహించారు. సుమారు 250 మంది భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. కేపీపాలెం నార్త్ పంచాయితీ ఉపసర్పంచ్, ఆలయ కమిటీ చైర్మన్ బెల్లపుకొండ వెంకట సూర్యనారాయణ (నాని) ఆధ్వర్యంలో బెల్లపుకొండ వెంకట శేషగిరి, బెల్లపుకొండ అచ్చం నాయుడు, మాదిరెడ్డి శ్రీనివాసు, వద్దినీడి రామకృష్ణ, బెల్లపుకొండ బుజ్జి, ఇతర సభ్యులు, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన పర్యవేక్షణ నిర్వహించారు.

# మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపిన ముత్యాలపల్లి రైతులు



**మొగల్తూరు, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రం మంచి అభివృద్ధిలో పనులు నడుస్తుందని పలువురు రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మొగల్తూరు మండలంలోని ముత్యాలపల్లి ఉప్పుటేరు డ్రైన్లలో పూడిక పేరుకుపోయి గుర్రపు డెక్క, కిక్కిసు మట్టి దెబ్బలో డ్రైన్లో పుడిపోతాం ఎగువ ప్రాంతాలు వరి సాగు చేసే రైతులు నీరు నిలవడంతో వేలాది ఎకరాలు ముప్పుకు గురవుతున్నాయి. 50 సంవత్సరాల పైబడినఈ డ్రైన్ల సమస్యను రైతులు నీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందించి పూడికతీత పనులకు నిధులు మంజూరు చేసారు. స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ చొరవతో రైతులకు ఇబ్బంది లేకుండా డ్రైన్లలో పనులు వేగవంతం చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ పనులు భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో రెండు డిజైన్లతో, ఒక కోక్కులేనితో అతివేగంగా జరుగుతున్నాయి. నిధులు మంజూరు చేసిన మంత్రి నిమ్మల రామానాయుడును పాలకొల్లు తన కార్యాలయంలో ముత్యాలపల్లి గ్రామం రైతులు నిప్పులేటి పల్లారావు, బొల్లం శ్రీనివాసరావు, బొక్క రామకృష్ణ, నిప్పులేటి శ్రీనివాసు, సాధనాల రాము, చింత వెంకటేశ్వలు, సాధనాల చిన్ని, ఆకన రామకృష్ణ, పలువురు రైతులు మంత్రిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు.

# బాలికల సంరక్షణ హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించాలి

## -ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిణి సుగుణ




**అనంతగిరి, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** అనంతగిరి మండల కేంద్రంలో గల అనంతగిరి బాలికల పాఠశాల2లో జాతీయ బాలికల దినోత్సవం సిడిపిఓ సుగుణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ సుగుణ మాట్లాడుతూఆడపిల్ల దేశానికీ ఒక గర్వకారణం, ఆదర్శం అన్నారు. ఆడపిల్లను పుట్టనిద్దాం.. బతకనిద్దాం.. చదివిద్దాం.. ఎదగనిద్దామని నేడు బాలికల సంరక్షణ హక్కుల దినోత్సవం సందర్భంగా అనంతగిరి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారిని సుగుణ అన్నారు.బాలికల సంరక్షణ హక్కులను ప్రతి ఒక్కరు గౌరవించి పరిరక్షించాలని అన్నారు. బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదలపై ఆమె అవగాహన కల్పించారు. ప్రతి ఒక్క తల్లిదండ్రులు ఆడపిల్లలను మగవారితో సమానంగా పెంచాలని, చదివించాలని, గౌరవించాలని ఆమె కోరారు. ఆడపిల్లలు చిన్నతనం నుండే బాగా చదువుకుని మగవారితో సమానంగా ఉన్నత శిఖరాలను చేరుకోవాలన్నారు. బాల్యవివాహాలను ప్రతి ఆడపిల్ల వ్యతిరేకించాలని ఆమె సూచించారు. బాల్య వివాహాలు ఎక్కడ జరిగిన వెంటనే సమాచారం అందించాలని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతి ఆడపిల్లలు తమ హక్కులను బాధ్యతలను తెలుసుకొని వీటి ద్వారా సమాజంలో అభివృద్ధి సాధించుటకు ఎంతో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అనంతగిరి బాలికల పాఠశాల2 ప్రధాన ఉపాధ్యాయురాలు మంగమ్మ, సూపర్వైజర్స్ సంతోషి కుమారి, లక్ష్మీదేవి, మహిళా పోలీస్ సునీత, అంగన్వాడీ కార్యకర్త కమిటీ లక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు నేస్తం రుణాల పంపిణీ




**మొగల్తూరు, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ సహకారంతో కూటమి ప్రభుత్వం అభివృద్ధి పథంలో తీసుకు వెళుతున్నట్లు మొగల్తూరు సొసైటీ చైర్మన్ నిప్పులేటి తారక రామారావు అన్నారు. సొసైటీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన నిర్వహించిన సభ్యుల సమావేశంలో మాట్లాడారు. సొసైటీ కార్యాలయంలో రైతు నేస్తం ద్వారా 8 మంది రైతులకు రూ. 40 లక్షలు రుణాలు అందించారు. సంఘ సభ్యులు, సంఘ డైరెక్టర్లు, సంఘ సిబ్బంది సంయుక్త సహకారంతో సంఘాన్ని లాభాల బాటలో తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు చైర్మన్ రామారావు తెలిపారు. సంఘ పరిధిలో రైతులకు ఎరువులు, పురుగు మందులు సరసమైన ధరలకు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ పర్సన్ కౌరు నాగేశ్వరరావు, మైలబత్తుల రాంబాబు, సంఘ సీ.ఈ.వో, లబ్ధిదారులు, సంఘ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# వైయస్ఆర్సీపీ పంచాయతీ రాజ్ విభాగ కార్యదర్శిగా తేజ

**టీ.నర్సాపురం, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** – పోలవరం నియోజకవర్గం టీ. నర్సాపురం మండలం వీరభద్రవరానికి చెందిన ఉమ్మడి సాయి తేజను రాష్ట్ర పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శిగా నియమించారు. ఆ మేరకు తాడేపల్లి పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. సాయి తేజకు రాష్ట్ర స్థాయి పదవి లభించడం పట్ల పార్టీ నాయకులు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు.



# ఏపీ నిట్ లో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**తాడేపల్లిగూడెం, జనవరి24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి చేరుకోవాలనే లక్ష్యంతోనే గురువులు విద్య నేర్పుతారని ఏపీ నిట్ రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి సూచించారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆంధ్రప్రదేశ్ (ఏపీ నిట్)లో 2015-2019, 2016-2020 బ్యాచ్ ల్లో నాలుగేళ్ల ఇంజినీరింగ్ కోర్సును పూర్తి చేసుకున్న బీటెక్ పూర్వ విద్యార్థుల తొలి ఆత్మీయ సమ్మేళనాన్ని సంస్థ ప్రాంగణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ కెరీర్, అలుమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ దినేష్ శంకర్ రెడ్డి మాట్లాడుతూ జీవితంలో ఎంత ఎత్తుకు ఎదిగినా జన్మనిచ్చిన తల్లిదండ్రులతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఎప్పటికి మరిచిపోకూడదని తెలిపారు.పూర్వ విద్యార్థులు, విద్యా సంస్థ మధ్య బలమైన అనుబంధానికి, పునాదికి ఇటువంటి ఆత్మీయ వేడుకలే నిదర్శనమని, భవిష్యత్తులో కూడా ఇదే ఒరవడిని కొనసాగిస్తామని చెప్పారు. పూర్వ విద్యార్థులు పరిశోధన, విద్యా సంబంధమైన విషయాల్లో తమతో కలిసి పనిచేస్తూ విద్యాసంస్థ ప్రగతికి, పురోభివృద్ధికి దోహదపడాలని వివరించారు. ఏపీ నిట్ డీన్ స్టూడెంట్స్ కెరీర్, అలుమ్ని ఇంటర్నేషనల్ రిలేషన్స్ డాక్టర్ జీబి వీరేష్ కుమార్ మాట్లాడుతూ తమ పూర్వ విద్యార్థులను కలిసిననందుకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. పూర్వ విద్యార్థులు వివిధ హోదాల్లో రాణించడంతో పాటు మరిన్ని విజయాలు సాధించి మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని వివరించారు. పలువురు పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఏపీ నిట్ విద్యా సంస్థలో చదువుకోవటమే తమ జీవితాలకు కీలక మలుపు అని, ఇక్కడ పొందిన విద్య, క్రమశిక్షణ, విలువలే తమను వివిధ రంగాల్లో నిలబెట్టాయని చెప్పారు. తమ ఉన్నతకి ఎంతగానో దోహదపడిన విద్యాలయానికి తమ వంతు సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని ప్రకటించారు. అక్షర జ్ఞానాన్ని నేర్పించి, మంచి, చెడు చెప్పి, జీవితానికో దారి చూపించిన గురువులను సన్మానించుకునే అవకాశం దక్కటం తమ అదృష్టంగా భావిస్తున్నామని వివరించారు. అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి అసోసియేట్ డీన్, ఆచార్యులు డాక్టర్ సుదర్శన్ ధ్రువ సహా సమన్వయకర్తగా వ్యవహరించారు. ఆరేళ్ళ తరువాత విద్యా సంస్థలోకి అడుగుపెట్టిన మిత్రులందరూ ఒకరినొకరు ఎంతో ఆప్యాయతగా పలకరించుకున్నారు. ఒకరికొకరు తమ యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఆనాటి మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువుల ఆత్మీయ సాన్నిహిత్యాన్ని నెమరవేసుకున్నారు. అప్పటి మధుర క్షణాలను, స్మృతులను తలుచుకుని భావోద్వేగానికి గురయ్యారు. పూర్వ విద్యార్థులు గురువులతో స్వీయచిత్రాలు తీసుకుని ఆయా మధురస్మృతులను తమ తమ చరవాణిలలో భద్రపరచుకోవటం విశేషం. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. సాయంత్రం నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో డీన్లు డాక్టర్ జి.రవికిరణ్ శాస్త్రి, డాక్టర్ వి.సందీప్, డాక్టర్ ఎన్.జయరామ్, డాక్టర్ కార్తీక్ శేషాద్రి, డాక్టర్ హిమబిందు, పలువురు విభాగాధిపతులు, ఆచార్యులతోపాటు వివిధ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

# మన్యంలో కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

## -సియ్యారి దొన్నుదొర



**అనంతగిరి, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేఖరి):** కూటమి ప్రభుత్వం అభివృద్ధి పైపు పరుగులు తీస్తుంది అనేందుకు ఇదొక నిదర్శనం. అరకు నియోజకవర్గం అనంతగిరి మండలంలో లంగుపర్తి పంచాయతీలో మెట్టువలస జంక్షన్ నుండి వెలగలాపాడు వయా వంతెన గురువు, ఎర్రమట్టి నెలపాలెం గ్రామాల వరకు నాలుగు కిలోమీటర్ల భీటి రోడ్డు రెండు కోట్ల నిధులతో అరకు నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీ.ఎస్.ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్ సియ్యారి దొన్నుదొర శనివారం నాడు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. అనంతరం దొన్ను దొర మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంలో లోపం లేకుండా చూడాలని, నిరంతరం అధికారులు పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. నియోజకవర్గంలో ఒక్కొక్కటిగా గిరిజన గ్రామాలకు రహదారులు పూర్తి చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపడుతుందని, ప్రభుత్వం చేపట్టే పనులను నాణ్యత లేకుండా చేసి ప్రభుత్వంకి చెడ్డ పేరు తీసుకోని వస్తే ఎవరిని ఉపేక్షించేది లేదని దొన్ను దొర తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు, లంగుపర్తి గ్రామ కమిటీ అధ్యక్షులు సాంబమూర్తి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉభయ గోదావరి
https://epaper.teluguraastram.com
తెలుగురాష్ట్రం దినపత్రిక

# పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం

**-ఎంపీడీవో చంద్రశేఖరం**



**తాడేపల్లిగూడెం, జనవరి 24 (తెలుగురాష్ట్రం ప్రతినిధి):** ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవణాన్ని సాగించవచ్చని తాడేపల్లిగూడెం ఎంపీడీవో వి.చంద్రశేఖరం సూచించారు. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లిలో స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర థీమ్ జీరో గ్యాప్ శానిటేషన్ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడో శనివారం గ్రామంలో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. బహిరంగ మలమూత్ర విసర్జన మానేద్దాం- మరుగుదొడ్లను వాడదామనే నినాదంతో గ్రామంలోని పెద్దలు, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎంపీడీవో చంద్రశేఖరం గ్రామంలోని సామూహిక మరుగుదొడ్లను పరిశీలించి అక్కడ మరుగుదొడ్లు వాడుతున్న వారి వివరాలు సేకరించి అవసరమైతే వ్యక్తిగత మరుగుదొడ్లు అందించాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా ఇంటింటికి వెళ్లి కొన్ని మరుగుదొడ్ల పరిస్థితిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్ రఘునాధ రాజు, ఎం ఆర్ సి ఎం రవి కిరణ్, సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది, పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

# కోనసీమ తిరుమల వాడపల్లికి పోటెత్తిన భక్తజనం

**- స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు మహేష్**







**ఆత్రేయపురం, జనవరి 24, ( తెలుగు రాష్ట్రం )** కోనసీమ తిరుమల ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయానికి శనివారం భక్తజనం పోటెత్తారు. ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చారు. ఏడు శనివారాల వాడపల్లి వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడి విశ్వవ్యాప్తం కావడంతో ఏడు వారాల మొక్కు తీర్చుకునే వారి సంఖ్య ప్రతి వారం పెరుగుతూ వస్తోంది. అదేవిధంగా ఈ వారం వేకువజామునుంచే వేలాదిమంది భక్తులు మాడవీధుల్లో ఏడు ప్రదక్షిణలు చేసి స్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. సుప్రభాత సేవ, తొలి హారతి అనంతరం భక్తులను దర్శనానికి అనుమతించారు. క్యూలైన్ల ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్), కార్యనిర్వహణాధికారి, డిప్యూటీ కమిషనర్నల్లం సూర్య చక్రధరరావుల ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారు.వేలాదిమంది భక్తులు దేవస్థానం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం స్వీకరించారు.స్వామి వారిని దర్శించుకున్న సినీ నటుడు మహేష్ :సినీ నటుడు, రంగస్థలం ఫేం మహేష్ కుటుంబ సమేతంగా స్వామి వారిని దర్శించుకున్నారు. తన కుమారుడికి తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నారు. తనకు కుమారుడు పుట్టాలని తల్లి ఏడు శనివారాల మొక్కుకుందని, కుమారుడు జన్మించడంతో తులాభారం వేసి మొక్కు తీర్చుకున్నానని తెలిపారు.

# బాల్యంలో చదువు ముద్దు.. పెళ్ళి వద్దు..



**జగ్గయ్యపేట, జనవరి 24 (తెలుగురాష్ట్రం విలేకరి):** పట్టణంలోని బాలికోన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవ సందర్భంగా చిల్లకల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిడిపిఓ సత్యవేణి? పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాల వయస్సు నిండిన తరువాత మాత్రమే వివాహం చేసుకోవాలని సూచించారు. బాల్య వివాహాలు చేసుకున్న, వాటిని ప్రోత్సహించిన చట్ట పరమైన శిక్ష విధించబడుతుందన్నారు. బాల్యం లో చదువు ముద్దు అని, పెళ్ళి వద్దని ఆమె విద్యార్థులందరికి అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం విద్యార్థినులతో ప్రమాణం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ సరళా దేవి, సూపర్ వైజర్లు సువర్ణ, భాగ్యలక్ష్మి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# శుభ్రమైన పరిసరాలతోనే ఆరోగ్యం కాపాడుకోవచ్చు

**-- ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**









**కొత్తపేట, జనవరి 24 (ఈనాడు):** శుభ్రమైన తాగునీరు, పోషకాహారం మాత్రమే కాకుండా పరిసరాల పరిశుభ్రత కూడా ఆరోగ్యానికి అత్యంత అవసరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. శనివారం కొత్తపేట భవానీ కాలనీలో నిర్వహించిన స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా వీధుల్లో చెత్త ఊడ్చి శుభ్రం చేయడంతో పాటు, ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందరిచేత స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, ఇంటి పరిశుభ్రతతోనే సరిపెట్టకుండా చుట్టుపక్కల పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. నాగరికత పెరిగిన కొద్దీ అనారోగ్యాలు కూడా పెరుగుతున్నాయని, వాటి నివారణకు పరిశుభ్రతే ప్రధాన ఆయుధమన్నారు. ప్లాస్టిక్ వినియోగం విపరీతంగా పెరిగిందని, అది పర్యావరణానికి పెనుభూతంగా మారిందని పేర్కొన్నారు. డ్రెయిన్లలో, రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.కొత్తపేట పంచాయతీని పూర్తిగా పారిశుధ్యంగా ఉంచేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. డ్రెయిన్ల శుభ్రత కోసం జెసిబి కొనుగోలుకు సన్నాహాలు చేస్తున్నామని, త్వరలో డంపింగ్ యార్డు కూడా పూర్తి చేస్తామని చెప్పారు. డంపింగ్ యార్డు పూర్తయితే చెత్తను ఒకేచోట సక్రమంగా నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు.బహిరంగ మలవిసర్జన గణనీయంగా తగ్గిందని, మిగిలిన చోట్ల కూడా పూర్తిగా నియంత్రించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేపట్టిన దోమల నివారణ కార్యక్రమాన్ని గతంలో ప్రతిపక్షాలు హేళన చేశాయని, అయితే దోమల నియంత్రణతో అనేక వ్యాధులను నివారించవచ్చని ఇప్పుడు అందరికీ స్పష్టమైందన్నారు.“చెత్త నుంచి సంపద సృష్టించడమే ప్రభుత్వ లక్ష్యం” అని పేర్కొన్న ఎమ్మెల్యే, రీసైక్లింగ్ ద్వారా ఇది సాధ్యమవుతుందన్నారు. తడి చెత్త, కూరగాయల వ్యర్థాలు, పేడతో సేంద్రీయ ఎరువులు, బయోగ్యాస్ తయారు చేయవచ్చన్నారు. బయోగ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రభుత్వం సబ్సిడీ అందిస్తోందని తెలిపారు. చెత్త నుంచి గ్యాస్, విద్యుత్ ఉత్పత్తి చేసే బయోమాస్ పరిశ్రమలు ఏర్పాటుకు విస్తృత అవకాశాలు ఉన్నాయని చెప్పారు.పారిశుధ్య పరిరక్షణకు, ప్లాస్టిక్ నియంత్రణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కొంత సమయం కేటాయించి కృషి చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బూసి జయలక్ష్మి భాస్కరరావు, కంఠంశెట్టి శ్రీనివాస్, మిద్దె ఆదినారాయణ, తమ్మన సాయిప్రసాద్, గనిశెట్టి వీరేష్?తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 1వ తేదీ నుంచి పొడి చెత్తకు నిత్యావసర వస్తువులు




**రావులపాలెం, జనవరి 24,( తెలుగు రాష్ట్రం )** స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం రావులపాలెంలో పారిశుద్ధ్య నిర్వహణపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. తొలుత స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన సమావేశంలో ఎంపీడీవో సుబ్రహ్మణ్యం, గ్రామ కార్యదర్శి ఎల్. దుర్గాప్రసాద్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు అందరు సహరించాలని కోరారు. ఫిబ్రవరి 1వ తేదీ నుంచి గ్రామంలో స్వర్ణ రథం తిరుగుతుందని, గ్రామంలో ప్రతి ఇంటికి వచ్చి వారి నుంచి పొడి చెత్త తీసుకుని దాని విలువకు సబ్బులు, కొబ్బరి నూనె, షాంపూలు, బిస్కెట్ వంటి నిత్యావసర వస్తువులు ఇస్తారని చెప్పారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపిడిఓలు వీరేషా, అమరనాథ్, ఉప సర్పంచ్ గొలుగూరి మునిరెడ్డి, కూటమి నాయకులు పడాల బులికొండారెడ్డి, వెలగల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి ...



**ఏలూరు, జనవరి, 24 ( తెలుగు రాష్ట్రం )** స్థానిక జిల్లా కలెక్టరేటు ప్రాంగణంలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగు మిషన్ల గోడౌన్ ను శనివారం జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి తనిఖీ చేశారు. ఈవియం గోడౌన్ వద్ద సిసి కెమేరాలతో ఏర్పాటు చేసిన భద్రతా ఏర్పాట్లను ఈవియం యంత్రాలు బి.యులు, సియులు, వివిప్యాట్ లను, అక్కడి భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవీఎం గోడౌన్ తనిఖీలో భాగంగా ఈవియం గోడౌన్ కు వేసిన భద్రతా సీళ్లు, సిసి కెమెరాలు పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు, మొదలైనవి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ భారతీయ ఎన్నికల సంఘం ఆదేశాలు మేరకు ఈవియం గోడౌన్ కు పటిష్ట భద్రత కల్పించామన్నారు. ఎప్పటి కప్పుడు గొడౌన్ ను క్షుణంగా తనిఖీ చేసి ఎన్నికల సంఘానికి నివేదిక పంపిస్తున్నామన్నారు.. అనంతరం పరిశీలన రిజిస్టరులో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంతకం చేశారు. ఈవియం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీసు గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు ఆదేశించారు. జిల్లా కలెక్టరు వెంట డిఆర్ ఓ వి. విశ్వేశ్వరరావు, జిల్లా కలెక్టరేటు సూపరింటెండెంటు కె.సి.హెచ్. చల్లన్నదొర,వివిధ పార్టీల ప్రతినిధులు, తదితరులు ఉన్నారు.

# సంపూర్ణ పారిశుద్ధ్య జిల్లాగా రూపొందించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు.






**ఏలూరు, జనవరి, 24 ( తెలుగు రాష్ట్రం )** ఏలూరు జిల్లాను సంపూర్ణ పారిశుద్ధ్య జిల్లాగా రూపొందించడంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక కలెక్టరేట్ ఆవరణలో అధికారులు సిబ్బందితో కలిసి కలెక్టర్ మొక్కను నాటారు. అనంతరం సిబ్బందితో స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ సంపూర్ణ పారిశుద్ధ్యంపై ప్రతీ ఒక్కరూ దృష్టి పెట్టాలన్నారు. నెలలో ఒకరోజు కార్యాలయ సిబ్బంది అందరూ స్వచ్ఛంద్ర కార్యక్రమంలో పాల్గొని తమ కార్యాలయ ఆవరణ అంతా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ప్రతీ ప్రభుత్వ కార్యాలయంలో సింగల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నియంత్రించాలన్నారు. పారిశుధ్య కార్యక్రమాల ద్వారా పర్యావరణానికి కలిగే మేలుపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పర్యావరణానికి హాని లేని వస్తువులను మాత్రమే వినియోగించేలా ప్రజలను చైతన్య పరచాలన్నారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, కలెక్టరేట్ పరిపాలనాధికారి అనాంచారయ్య, వివిధ విభాగాల సూపెరింటెండెంట్లు చల్లన్న దొర , రవికుమార్, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

తెలుగురాష్ట్రం దినపత్రిక
SPORTS NEWS
https://epaper.teluguraastram.com
అమలాపురం
జనవరి 25
ఆదివారం 2026


# టి20 ప్రపంచకప్‌కు స్కాట్లాండ్?

## బంగ్లాదేశ్‌ను తొలగిస్తున్నట్లు ఐసిసి ప్రకటన

దుబారు: ఐసిసి టి20 ప్రపంచకప్?లో బంగ్లాదేశ్? స్థానంలో స్కాట్లాండ్? ఆడనున్నట్లు అంతర్జాతీయ క్రికెట్? మండలి(ఐసిసి) వెల్లడించింది. ఈ క్రమంలో బంగ్లాను వరల్డ్?కప్? జట్ల జాబితా నుంచి తొలగించింది. ర్యాంకింగ్స్? ఆధారంగా స్కాట్లాండ్?కు మెగా టోర్నీలో ఆడేందుకు అవకాశం కల్పించింది. ఈ విషయాన్ని శనివారం ఎక్స్? వేదికగా శనివారం ఐసిసి ప్రకటించింది. టి20 ప్రపంచకప్?కు దూరమైన బంగ్లాదేశ్? క్రికెట్? బోర్డు భారీ మూల్యం చెల్లించుకుంది. తమ నిర్ణయాన్ని సమీక్షించుకోవాలని ఐసిసి కోరినా వెనక్కి తగ్గని ఆ బోర్డుపై చర్యలకు ఉపక్రమించనున్నట్లు సమాచారం. ఇండియా వేదికల్లో మ్యాచ్?లు ఆడకుంటే మరో జట్టుకు చోటిస్తామని ఇప్పటికే తేల్చి చెప్పిన ఐసిసి శనివారం స్కాట్లాండ్?కు చోటు కల్పించింది. గ్రూప్?-సి బంగ్లాదేశ్? బదులు ఈ యూరోపియన్? జట్టు భారత్?లో ప్రపంచకప్? మ్యాచ్?లు ఆడనుంది. మెగా టోర్నీకి దూరమైన బంగ్లాదేశ్? బోర్డుపైనా ఆర్థిక భారం






పడనున్నట్లు సమాచారం. టోర్నీ మ్యాచ్?లు ఆడే ప్రతి జట్టు ఒక్కో మ్యాచ్?కు ఐసిసి తక్షణ ఫీజు క్రింద రూ.5కోట్లు ముట్టజెప్పనుంది. అలాగే ఐసిసి బిసిబికి అందజేసే వార్షిక వాటాను కోల్పోవాల్సి వస్తుంది. ఇది సుమారు రూ.330కోట్లుగా ఉండనున్నట్లు సమాచారం. అలాగే స్పాన్సర్? షిప్?, మీడియా హక్కుల రూపంలో దక్కే ఇతర ఎన్నో ప్రయోజనాలకు కూడా బిసిబికి దూరం కానున్నాయి.

**పాకిస్తాన్? బోర్డు మద్దతు..**

టి20 ప్రపంచకప్?కు దూరమైన బంగ్లాదేశ్?కు పాకిస్తాన్? క్రికెట్? బోర్డు(పిసిబి) మద్దతుగా నిలిచింది. వేదికల మార్పుపై చివరివరకు గట్టిగా నిలబడిన బంగ్లాదేశ్? బోర్డు(బిసిబి)కి, రాబోయే ఐసిసి టోర్నీల్లోనూ ఇలాంటి వైఖరే అవలంభించాలని పిసిబి ఛైర్మన్? మొహ్సిన్? నఖ్వీ శనివారం తెలిపాడు. విదేశాల్లో ఉన్న బంగ్లాదేశ్? ప్రధాని షాబాజ్? షరీఫ్? తిరిగి వచ్చిన అనంతరం కలుస్తానని తెలిపాడు.

# ఇండియా బ్యాటర్ల దెబ్బకు వణికిపోయిన సాంట్నర్..

## భారత్‌ను ఓడించాలంటే అదొక్కటే మార్గమట

**రాయ్‌పూర్ వేదికగా జరిగిన రెండో టీ20లో టీమిండియా సృష్టించిన విధ్వంసానికి న్యూజిలాండ్ కెప్టెన్ మిచెల్ సాంట్నర్ దిమ్మతిరిగిపోయింది. 209 పరుగుల భారీ లక్ష్యాన్ని భారత్ కేవలం 15.2 ఓవర్లలోనే ఊదేయడం చూసి సాంట్నర్ షాక్‌కు గురయ్యాడు. మ్యాచ్ అనంతరం అతను చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. భారత్‌ను ఓడించాలంటే ఎంత స్కోరు చేయాలని అడిగిన ప్రశ్నకు సాంట్నర్ ఇచ్చిన సమాధానం నవ్వులు పూయిస్తూనే, టీమిండియా పవర్‌ను చాటిచెబుతోంది.**





టీమ్ ఇండియా బ్యాటర్ల విధ్వంసకర బ్యాటింగ్ తీరు చూస్తుంటే ప్రత్యర్థి కెప్టెన్లకు ఏం చేయాలో పాలుపోవడం లేదు. రాయ్‌పూర్ వేదికగా శుక్రవారం (జనవరి 23) జరిగిన రెండో టీ20లో న్యూజిలాండ్ మొదట బ్యాటింగ్ చేసి 6 వికెట్ల నష్టానికి 208 పరుగుల భారీ స్కోరు సాధించింది. సాధారణంగా ఏ టీ20 మ్యాచ్‌లోనైనా 209 పరుగుల లక్ష్యం అంటే అది కొండంత స్కోరు. కానీ టీమిండియా మాత్రం ఆ లక్ష్యాన్ని ఒక ఆట ఆడుకుంది. ఓపెనర్లు సంజు శాంసన్, అభిషేక్ శర్మ కేవలం 6 పరుగులకే అవుట్ అయినా.. ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్ వీరవిహారం చేయడంతో భారత్ మరో 28 బంతులు మిగిలి ఉండగానే విజయం అందుకుంది.

ఈ ఘోర పరాజయం తర్వాత ప్రెజంటేషన్ సెర్మనీలో మిచెల్ సాంట్నర్ చాలా నీరసంగా కనిపించాడు. "ఇండియా లాంటి బలమైన బ్యాటింగ్ లైనప్ ఉన్న జట్టుపై ఎంత స్కోరు చేస్తే సరిపోతుంది" అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సాంట్నర్ నవ్వుతూ, "నా ఉద్దేశం ప్రకారం 300 పరుగులు చేయాలి" అని బదులిచ్చాడు. ఈ సమాధానం విన్నవారంతా ఒక్కసారిగా ఆశ్చర్యపోయారు. భారత్ దగ్గర ప్రతి బ్యాటర్‌కు స్వేచ్ఛగా ఆడే లైసెన్స్ ఉందని, అందుకే మొదటి బంతి నుంచే వారు విరుచుకుపడుతున్నారని సాంట్నర్ కొనియాడాడు. సాంట్నర్ మాట్లాడుతూ.. "మేము మంచి స్కోరే సాధించామనుకున్నాం. కానీ ఇండియా బ్యాటింగ్ చూశాక 200 లేదా 210 పరుగులు అసలు సరిపోవని అర్థమైంది. ఇక్కడ వికెట్లు చాలా బాగున్నాయి, దానికి తోడు ఇండియా బ్యాటర్లు చాలా లోతు వరకు ఉన్నారు. మా బౌలర్లు శ్రమించినా ప్రయోజనం లేకుండా పోయింది. మేము ఇంకా కష్టపడాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత క్రికెట్‌లో 200 రన్స్ అనేవి సేఫ్ టార్గెట్ కాదని తేలిపోయింది" అంటూ తన అసహనాన్ని వ్యక్తం చేశాడు.

భారత్ ఈ రన్ ఛేజ్‌తో ఒక అరుదైన రికార్డును కూడా తన పేరిట లిఖించుకుంది. కేవలం 10 పరుగుల లోపే రెండు వికెట్లు కోల్పోయి, 200 కంటే ఎక్కువ పరుగుల లక్ష్యాన్ని అత్యంత వేగంగా ఛేదించిన జట్టుగా భారత్ నిలిచింది. ఈ గెలుపుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భారత్ 2-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక మూడో టీ20 గెలిస్తే కివీస్‌ను టీమిండియా క్లీన్ స్వీప్ చేయడం ఖాయం. సాంట్నర్ వ్యాఖ్యలు చూస్తుంటే కివీస్ జట్టు భారత్ బ్యాటింగ్ పవర్ కి ఎంతలా భయపడుతుందో అర్థమవుతోంది.

# సన్‌రైజర్స్ నయా రికార్డ్.. వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు కావ్య మారన్ సేన!





సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ జట్టు తన తిరుగులేని ఆధిపత్యాన్ని చాటుతోంది. వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు చేరుకుని ఈ లీగ్‌లో తామే కింగ్ అని నిరూపించుకుంది. శుక్రవారం జరిగిన రెండో క్వాలిఫైయర్ మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్‌ను మట్టికరిపించి టైటిల్ వేటలో నిలిచింది. ఈ అద్భుత విజయాన్ని చూసి సన్‌రైజర్స్ యజమాని కావ్య మారన్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. స్టేడియంలోనే ఆమె గెంతులేస్తూ తన సంతోషాన్ని పంచుకున్నారు.

దక్షిణాఫ్రికా గడ్డపై జరుగుతున్న సౌతాఫ్రికా టీ20 లీగ్‌లో సన్‌రైజర్స్ ఈస్టర్న్ కేప్ అజేయ శక్తిగా ఎదుగుతోంది. జనవరి 23, శుక్రవారం జరిగిన క్వాలిఫైయర్-2 మ్యాచ్‌లో పార్ల్ రాయల్స్‌ను 7 వికెట్ల తేడాతో చిత్తు చేసి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకుంది. ఇప్పటికే రెండుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన సన్‌రైజర్స్, వరుసగా నాలుగోసారి ఫైనల్‌కు చేరడం ఒక రికార్డు. ఐపీఎల్‌లో చెన్నై సూపర్ కింగ్స్ ఎంత బలంగా ఉంటుందో, సౌతాఫ్రికా లీగ్‌లో సన్‌రైజర్స్ అంతటి ఆధిపత్యాన్ని కనబరుస్తోంది. ఈ మ్యాచ్‌లో 21 ఏళ్ల యువ ఆల్‌రౌండర్ జేమ్స్ కోల్స్ సన్‌రైజర్స్ విజయంలో కీలక పాత్ర పోషించాడు. మొదట బ్యాటింగ్ చేసిన పార్ల్ రాయల్స్ 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి కేవలం 117 పరుగులు మాత్రమే చేయగలిగింది. సన్‌రైజర్స్ బౌలర్ ముత్తుస్వామి 3 వికెట్లతో కివీస్ బ్యాటర్లను వణికించగా, కోల్స్ పొదుపుగా బౌలింగ్ చేసి ఒక వికెట్ తీశాడు. అనంతరం 118 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన సన్‌రైజర్స్ 50 పరుగులకే 3 వికెట్లు కోల్పోయి కాస్త తడబడింది. అయితే ఐదో నంబర్‌లో వచ్చిన జేమ్స్ కోల్స్ కేవలం 19 బంతుల్లోనే 45 పరుగులు (4 ఫోర్లు, 3 సిక్సర్లు) బాది మ్యాచ్‌ను కేవలం 11.4 ఓవర్లలోనే ముగించేశాడు.

జట్టు విజయం ఖాయం కాగానే వీఐపీ బాక్స్‌లో ఉన్న కావ్య మారన్ ఆనందంతో ఉప్పొంగిపోయారు. స్టేడియంలో గెంతులేస్తూ తన సంతోషాన్ని వ్యక్తం చేసిన ఆమె, వెంటనే పక్కనే ఉన్న తన తండ్రి, సన్ గ్రూప్ అధినేత కళానిధి మారన్‌ను ఆప్యాయంగా హత్తుకున్నారు. సాధారణంగా కళానిధి మారన్ మ్యాచ్‌లకు రావడం చాలా అరుదు, కానీ ఈ కీలక పోరును చూడటానికి ఆయన రావడమే కాకుండా, తన కుమార్తె పడుతున్న ఆరాటాన్ని, జట్టు సాధించిన విజయాన్ని చూసి మురిసిపోయారు. ఈ ఫొటోలు, వీడియోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి.

గత మూడు సీజన్లలో ఫైనల్స్ ఆడి రెండుసార్లు ట్రోఫీ గెలిచిన సన్‌రైజర్స్, ఈసారి కూడా టైటిల్ గెలిచి హ్యాట్రిక్ కొట్టాలని పట్టుదలతో ఉంది. జట్టులో సీనియర్లతో పాటు యువ ఆటగాళ్లు కూడా ఫామ్‌లో ఉండటం కావ్యా మారన్ నమ్మకాన్ని రెట్టింపు చేస్తోంది. దక్షిణాఫ్రికా లీగ్‌లో తన జట్టు సాధిస్తున్న విజయాలు చూసి ఐపీఎల్ సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫ్యాన్స్ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నారు. ఇదే ఊపును ఫైనల్‌లోనూ కొనసాగించి మూడోసారి టైటిల్ గెలవాలని సన్‌రైజర్స్ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు.

# గంభీర్ కాదు..ఆ వ్యక్తి కాళ్ల మీద పడ్డ సూర్యకుమార్..

## కారణం తెలిస్తే వావ్ అనాల్సిందే

టీమిండియా టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ మైదానంలో తన బ్యాట్‌తోనే కాదు, తన ప్రవర్తనతోనూ అందరి మనసు గెలుచుకున్నాడు. న్యూజిలాండ్‌తో జరిగిన రెండో టీ20లో ఆకాశమే హద్దుగా చెలరేగి, 82 పరుగుల మెరుపు ఇన్నింగ్స్‌తో జట్టుకు విజయాన్ని అందించిన సూర్య.. మ్యాచ్ ముగిసిన తర్వాత ఒక అరుదైన దృశ్యానికి వేదికయ్యాడు. దాదాపు 15 నెలల తర్వాత అంతర్జాతీయ టీ20ల్లో హాఫ్ సెంచరీ మార్కును అందుకున్న సంతోషంలో, సూర్య చేసిన ఒక పని ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. రాయ్‌పూర్ టీ20లో న్యూజిలాండ్ నిర్దేశించిన 209 పరుగుల భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ తన విశ్వరూపాన్ని ప్రదర్శించాడు. గత కొన్ని నెలలుగా ఫామ్ లేమితో ఇబ్బంది పడుతున్న సూర్యపై విమర్శలు వెల్లువెత్తాయి. చివరిసారిగా 2024 అక్టోబర్‌లో బంగ్లాదేశ్‌పై హైదరాబాదులో హాఫ్ సెంచరీ చేసిన సూర్య, మళ్లీ ఇన్నాళ్లకు అంటే సుమారు 15 నెలల తర్వాత తన మార్క్ ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 37 బంతుల్లోనే 82 పరుగులు చేసి అజేయంగా నిలిచిన సూర్య, జట్టుకు ఘనవిజయాన్ని అందించాడు. అయితే మ్యాచ్ గెలిచిన అనంతరం జరిగిన ఒక సంఘటన నెటిజన్ల మనసును హత్తుకుంది.

జట్టులోని ఆటగాళ్లతో పాటు కోచ్ గౌతమ్ గంభీర్‌కు షేక్ హ్యాండ్ ఇచ్చిన సూర్యకుమార్.. టీమిండియా త్రో-డౌన్ స్పెషలిస్ట్ రఘు కనిపించగానే ఒక్కసారిగా ఆయన కాళ్లపై పడి నమస్కరించాడు. ఇది చూసి రఘు కూడా ఆశ్చర్యపోయి వెంటనే సూర్యను పైకి లేపి హత్తుకున్నారు. అసలు సూర్య అంతటి గౌరవాన్ని రఘుకు ఎందుకు ఇచ్చాడంటే.. ఫామ్ కోల్పోయి సతమతమవుతున్న సమయంలో నెట్స్ లో గంటల తరబడి సూర్యకు ప్రాక్టీస్ చేయించింది రఘునే. గంటకు 150 కిలోమీటర్ల వేగంతో బంతులు విసురుతూ, బ్యాటర్లను మ్యాచ్‌కు సిద్ధం చేయడంలో రఘు దిట్ట. రఘు టీమిండియాలో గత పదేళ్లుగా కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ వంటి దిగ్గజాలు కూడా రఘు సేవలను




బహిరంగంగానే కొనియాడారు. "మేము మ్యాచ్‌ల్లో రాణించడానికి కారణం నెట్స్‌లో రఘు మాపై చూపించే కఠినత్వమే" అని కోహ్లీ ఒకానొక సందర్భంలో చెప్పాడు. ఇప్పుడు సూర్యకుమార్ యాదవ్ కూడా తన రీఎంట్రీలో రఘు పాత్ర ఎంత ఉందో ఈ చిన్న చేష్ట ద్వారా ప్రపంచానికి చాటిచెప్పాడు. కేవలం కొన్ని వారాల క్రితమే తిలక్ వర్మ కూడా సెంచరీ చేసిన తర్వాత రఘు కాళ్లు మొక్కిన విషయం తెలిసిందే. ఈ వీడియోలో సూర్యకుమార్ యాదవ్, ఇషాన్ కిషన్ ఒకరినొకరు హత్తుకోవడం.. హార్దిక్ పాండ్యా, అభిషేక్ శర్మ కలిసి ఇషాన్‌ను అభినందించడం కూడా చూడవచ్చు. భారత జట్టులో ఉన్న ఈ సమిష్టితత్వం, పెద్దల పట్ల ఉన్న గౌరవం చూసి ఫ్యాన్స్ ఫిదా అవుతున్నారు. "గురువు అంటే గంభీర్ మాత్రమే కాదు.. తెర వెనుక కష్టపడే రఘు లాంటి వారు కూడా గొప్ప గురువులే" అని నెటిజన్లు కామెంట్ చేస్తున్నారు. మొత్తానికి సూర్య బ్యాట్ తోనే కాదు తన వ్యక్తిత్వంతోనూ నంబర్ వన్ అని నిరూపించుకున్నాడు.

# రంజీ ట్రోఫీ...

## క్వార్టర్ ఫైనల్స్ దిశగా దూసుకెళుతున్న ఆంధ్రా జట్టు

**విదర్భతో మ్యాచ్?లో పట్టు బిగించిన ఆంధ్ర జట్టు - గెలుపుకు 166 పరుగుల దూరంలో నిలిచిన ఆంధ్ర**

**అర్ధశతకంతో ఆకట్టుకున్న యువ బ్యాటర్ షేక్ రషీద్**




రంజీ ట్రోఫీ 2025-26 సీజన్?లో ఆంధ్ర జట్టు క్వార్టర్ ఫైనల్స్ దిశగా మరో కీలక అడుగు వేసింది. అనంతపురంలో విదర్భతో జరుగుతున్న మ్యాచ్?లో మూడో రోజు ఆట ముగిసే సమయానికి పటిష్ట స్థితిలో నిలిచింది. 259 పరుగుల లక్ష్య ఛేదనలో ఆంధ్ర జట్టు రెండో ఇన్నింగ్స్?లో వికెట్ నష్టానికి 93 పరుగులు చేసింది. విజయానికి ఇంకా 166 పరుగులు అవసరం కాగా, 9 వికెట్లు చేతిలో ఉన్నాయి. యువ బ్యాటర్ షేక్ రషీద్ (50బి) అజేయ అర్ధశతకంతో ఆకట్టుకోగా, వికెట్ కీపర్ కేఎస్ భరత్ (27బి) అతనికి చక్కటి సహకారం అందిస్తున్నాడు. వీరిద్దరూ అభేద్యమైన రెండో వికెట్?కు 78 పరుగులు జోడించి క్రీజులో నిలిచారు. చివరి రోజు వీరిద్దరూ నిలకడగా ఆడితే ఆంధ్ర విజయం లాంఛనమే కానుంది. అంతకుముందు, ఆంధ్ర బౌలర్లు విజృంభించడంతో విదర్భ రెండో ఇన్నింగ్స్?లో 191 పరుగులకే కుప్పకూలింది. యశ్ రాథోడ్ (56) ఒక్కడే రాణించాడు. ఆంధ్ర బౌలర్లలో కె. సాయితేజ 4 వికెట్లతో చెలరేగగా, నితీశ్ కుమార్ రెడ్డి, సౌరభ్ కుమార్, త్రిపురాన విజయ్ కీలక వికెట్లు పడగొట్టారు. మరోవైపు, భువనేశ్వర్?లో ఒడిశాతో జరుగుతున్న మ్యాచ్?లో తమిళనాడు విజయం దిశగా సాగుతోంది. ఓపెనర్ ఎస్.ఆర్. అతీశ్ (88), సోను యాదవ్ (74) రాణించడంతో ఒడిశా ముందు 455 పరుగుల భారీ లక్ష్యాన్ని నిర్దేశించింది. ఆట ముగిసే సమయానికి ఒడిశా 47/2 స్కోరుతో ఎదురీదుతోంది. లక్నోలో జరుగుతున్న మరో మ్యాచ్?లో, ఝార్ఖండ్ చేతిలో ఉత్తరప్రదేశ్ ఘోర పరాజయం పాలవడం ఖాయంగా కనిపిస్తోంది.

# 26న "వీడీ 14" టైటిల్ ప్రకటన




విజయ్ దేవరకొండ, రశ్మిక మందన్న జంటగా రాహుల్ సంకృత్యన్ దర్శకత్వంలో ప్రెస్టీజియస్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న "వీడీ 14" మూవీ నుంచి క్రేజీ అప్డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ నెల 26న రిపబ్లిక్ డే సందర్భంగా ఈ సినిమా టైటిల్ అనౌన్స్ చేయబోతున్నట్లు ప్రకటించారు. "వీడీ 14" చిత్రాన్ని టీ సిరీస్ సమర్పణలో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా బ్రిటీష్ కాలం నేపథ్యంతో పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కనుంది. 19వ సెంచరీ నేపథ్యంతో 1854 నుంచి 1878 మధ్య కాలంలో జరిగిన యదార్థ చారిత్రక సంఘటనల ఆధారంగా భారీ పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా "వీడీ 14" సినిమా రూపొందుతోంది. 'డియర్ కామ్రేడ్', 'ఖుషి' వంటి సక్సెస్ ఫుల్ సినిమాల తర్వాత మైత్రీ మూవీ మేకర్స్, విజయ్ కలిసి చేస్తున్న మూడో చిత్రమిది. 'టాక్సీవాలా' లాంటి సూపర్ హిట్ తర్వాత విజయ్ దేవరకొండ, రాహుల్ సంకృత్యన్ ఈ సినిమాతో మరోసారి కలిసి పనిచేస్తున్నారు. 'గీత గోవిందం', 'డియర్ కామ్రేడ్' తర్వాత "వీడీ 14?లో మూడోసారి రశ్మిక, విజయ్ జంటగా కనిపించనున్నారు.

# జాన్ అబ్రహాంకు నటన వచ్చేది కాదు: రిమీ సేన్



2000వ దశకంలో 'ధూమ్', 'హంగామా', 'ఫిర్ హేరా ఫేరీ' వంటి సూపర్ హిట్ సినిమాలతో బాలీవుడ్ యువతను ఆకట్టుకున్న నటి రిమీ సేన్ ఇప్పుడు మరోసారి వార్తల్లో నిలిచారు. ప్రస్తుతం సినిమాలకు దూరంగా ఉండి దుబాయ్?లో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో స్థిరపడిన ఆమె, తాజాగా ఓ పాడ్?కాస్ట్?లో పాల్గొని తన సినీ ప్రయాణంతో పాటు పలువురు స్టార్?ల గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బాలీవుడ్ హీరో జాన్ అబ్రహాం గురించి ఆమె చేసిన వ్యాఖ్యలు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. కెరీర్ ప్రారంభ దశలో జాన్ అబ్రహాం ఒక మోడల్ మాత్రమేనని, అప్పట్లో అతనికి నటన పెద్దగా రాదని రిమీ సేన్ స్పష్టంగా చెప్పారు. అయితే తన బలహీనతలను అర్థం చేసుకుని, తెలివిగా పాత్రలను ఎంచుకోవడమే జాన్ అబ్రహం విజయానికి కారణమని ఆమె అభిప్రాయపడ్డారు. తన నటనపై విమర్శలు వచ్చినా వాటికి స్పందించకుండా, తన బాడీ, లుక్స్ హైలైట్ అయ్యే యాక్షన్ సినిమాలకే ప్రాధాన్యత ఇచ్చాడని, ఇది అతను అనుసరించిన స్ట్రాటజీ అని వివరించారు. ఒకసారి క్రేజ్ వచ్చాక కెమెరా ముందు అనుభవంతో మెల్లమెల్లగా నటన కూడా మెరుగుపర్చుకున్నాడని, ఆ తర్వాత నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను కూడా చేయగలిగాడని రిమీ సేన్ తెలిపారు. ప్రస్తుతం జాన్ అబ్రహాం కేవలం నటుడిగానే కాకుండా మంచి బిజినెస్?మ్యాన్?గా కూడా ఎదిగాడని, ప్రొడక్షన్ రంగంలోకి వచ్చి కంటెంట్?కు విలువ ఉన్న సినిమాలను నిర్మిస్తూ విజయాలు సాధిస్తున్నాడని ప్రశంసించారు. 2004లో సంజయ్ గాధ్వి దర్శకత్వంలో యశ్?రాజ్ ఫిల్మ్స్ బ్యానర్?పై తెరకెక్కిన 'ధూమ్' సినిమా అప్పట్లో బాలీవుడ్?ను ఊపేసిందని, అదే యాక్షన్ ఫ్రాంచైజీకి బీజం వేసిందని రిమీ సేన్ గుర్తు చేసుకున్నారు. ఆ సినిమాలో అభిషేక్ బచ్చన్ భార్య పాత్రలో రిమీ సేన్ నటించగా, జాన్ అబ్రహాం నెగెటివ్ రోల్?లో ప్రేక్షకులను ఆకట్టుకున్నాడు. ఇక జాన్ అబ్రహాం తాజా ప్రాజెక్టుల విషయానికి వస్తే, చివరిగా 'టెహ్రాన్' అనే స్పై యాక్షన్ థ్రిల్లర్?తో నెట్?ఫ్లిక్స్ ఓటీటీలో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ప్రస్తుతం అరుణ్ గోపాలన్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'తారిఖ్' సినిమాలో నటిస్తున్నాడు. మరోవైపు, రిమీ సేన్ తెలుగులో కూడా తన గ్లామర్?తో అభిమానులను సంపాదించారు. మెగాస్టార్ చిరంజీవికి జోడీగా 'అందరివాడు' సినిమాలో నటించి తెలుగు ప్రేక్షకులకు దగ్గరయ్యారు.

# కాల్పుల కేసు -- బాలీవుడ్


## సినీనటుడు కమల్ రషీద్ ఖాన్ అరెస్ట్?



ముంబయి : బాలీవుడ్? సినీనటుడు, సినీ విమర్శకుడు కమల్? రషీద్? ఖాన్? (కెఆర్?కె) అరెస్టయ్యారు. అంధేరిలోని ఓషివారా ప్రాంతంలో ఉన్న ఒక నివాస భవనం పై కాల్పులు జరిపినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో .. ముంబయి పోలీసులు అతడిని అరెస్టు చేశారు. జనవరి 18 న జరిగిన ఈ ఘటనపై లోతైన విచారణ జరిపిన అనంతరం పోలీసులు ఆయనను శనివారం (జనవరి 24, 2026) తెల్లవారుజామున అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల విచారణలో కెఆర్?కె తన నేరాన్ని అంగీకరించినట్లు తెలుస్తుంది. తన వద్ద ఉన్న లైసెన్స్?డ్? గన్?ను శుభ్రం చేసిన తర్వాత, అది సరిగ్గా పనిచేస్తుందో లేదో పరీక్షించడానికి తన ఇంటికి ఎదురుగా ఉన్న మడ అడవుల వైపు నాలుగు రౌండ్లు కాల్పులు జరిపినట్లు కెఆర్?కె వెల్లడించారు. అయితే, ఆ సమయంలో వీచిన బలమైన గాలుల వల్ల బుల్లెట్లు దారి తప్పి సమీపంలోని 'నలంద' సొసైటీ భవనాన్ని తాకాయని చెప్పారు. ఎవరినీ గాయపరచాలనే ఉద్దేశం తనకు లేదని కెఆర్?కె పోలీసులకు తెలిపారు. ఈ కాల్పుల వల్ల భవనంలోని రెండో అంతస్తులో నివసించే రైటర్?-డైరెక్టర్? నీరజ్? కుమార్? మిశ్రా, నాలుగో అంతస్తులోని మోడల్? ప్రతీక్? బైద్? ఫ్లాట్? ల గోడలు, కిటికీలకు బుల్లెట్లు తగిలాయి. ఘటనా స్థలంలో బుల్లెట్? షెల్స్? స్వాధీనం చేసుకున్న పోలీసులు... సీసీటీవీ దృశ్యాల ఆధారంగా కాల్పులు కెఆర్?కె నివాసం నుండే జరిగినట్లు గుర్తించారు. ప్రస్తుతం ఆయన తుపాకీని స్వాధీనం చేసుకున్న పోలీసులు, తదుపరి విచారణ నిమిత్తం కోర్టులో హాజరుపరచనున్నారు.

# 'కమిటీ కుర్రోళ్లు' తర్వాత నిహారిక కొత్త సినిమా..

## ఆకట్టుకుంటున్న 'రాకాస' గ్లింప్స్




'కమిటీ కుర్రోళ్లు' వంటి విజయవంతమైన చిత్రం తర్వాత నిర్మాతగా నిహారిక కొణిదెల మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్?తో ముందుకు వస్తున్నారు. ఆమె నిర్మాణ సంస్థ 'పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్' బ్యానర్?పై సంగీత్ శోభన్ హీరోగా 'రాకాస' అనే సినిమాను నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన గ్లింప్స్?ను తాజాగా చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ గ్లింప్స్?కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వస్తోంది. గ్లింప్స్ ప్రారంభంలో "ప్రతీ కథలో ఒక సమస్య, దాన్ని పరిష్కరించడానికి ఒక వీరుడు ఉంటాడు" అంటూ గంభీరమైన వాయిస్ ఓవర్?తో మొదలవుతుంది. ఆ వీరుడు తనేనంటూ సంగీత్ శోభన్ ఎలివేషన్ ఇచ్చుకోవడం ఆసక్తి రేపుతుంది. అయితే, ఆ వెంటనే కథ సెటైరికల్, కామెడీ టర్న్ తీసుకోవడంతో గ్లింప్స్ సరదాగా సాగుతుంది. దీన్నిబట్టి సంగీత్ శోభన్ తనదైన కామెడీ టైమింగ్?తో మరోసారి ప్రేక్షకులను అలరించనున్నట్లు స్పష్టమవుతోంది. మానస శర్మ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో నయన్ సారిక హీరోయిన్?గా నటిస్తున్నారు. అనుదీప్ దేవ్ సంగీతం అందిస్తుండగా, నిహారికతో కలిసి ఉమేశ్?కుమార్ బన్సల్ ఈ సినిమాను సంయుక్తంగా నిర్మిస్తున్నారు. భారీ అంచనాలతో తెరకెక్కుతున్న ఈ క్రేజీ ఎంటర్?టైనర్?ను ఏప్రిల్ 3న థియేటర్లలో విడుదల చేయనున్నట్లు నిర్మాతలు ప్రకటించారు.

# కొత్త చాప్టర్ ప్రారంభమైంది: సుస్మిత కొణిదెల



టాలీవుడ్లో మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ తార స్థాయిలో ఉంటుంది. ఆయన నుంచి సినిమా వస్తుందంటే చాలు... థియేటర్లు పండుగ వాతావరణంతో నిండిపోతాయి. అలాంటి అంచనాల మధ్య సంక్రాంతి కానుకగా విడుదలైన 'మన శంకర వరప్రసాద్ గారు' ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్?గా మారింది. సక్సెస్ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, విడుదలైన మొదటి రోజు నుంచే పాజిటివ్ టాక్?తో దూసుకెళ్లింది. ఫ్యామిలీ ఆడియెన్స్?కు నచ్చే కామెడీ, మెగాస్టార్ మాస్ టైమింగ్, భావోద్వేగాలకు తగ్గ కథనం కలిసి సినిమాకు బలంగా నిలిచాయి. దీనికి తోడు విక్టరీ వెంకటేశ్ కీలక పాత్రలో కనిపించడం ప్రేక్షకులకు అదనపు ఆకర్షణగా మారింది. బాక్సాఫీస్ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమా ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా రూ.300 కోట్లకు పైగా వసూళ్లు సాధించింది. ప్రాంతీయ చిత్రాల చరిత్రలోనే అరుదైన రికార్డులను నమోదు చేస్తూ, సంక్రాంతి సీజన్లో బిగ్గెస్ట్ బ్లాక్?బస్టర్?గా నిలిచింది. ఇక ఈ ఘన విజయం నిర్మాతలకు కూడా కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. ఈ చిత్రాన్ని నిర్మించిన సుస్మిత కొణిదెల, తన నిర్మాణ సంస్థ 'గోల్డ్ బాక్స్ ఎంటర్?టైన్?మెంట్స్' కొత్త కార్యాలయాన్ని ప్రారంభించారు. 'న్యూ చాప్టర్ బిగిన్స్' అంటూ సోషల్ మీడియా ద్వారా ఆఫీస్ ఫొటోలు షేర్ చేస్తూ, భవిష్యత్తులో ఈ బ్యానర్ నుంచి మరిన్ని భారీ సినిమాలు రాబోతున్నాయని సంకేతాలు ఇచ్చారు. షైన్ స్క్రీన్?తో కలిసి ఈ సినిమాను నిర్మించిన గోల్డ్ బాక్స్ ఎంటర్?టైన్?మెంట్స్, తొలి ప్రయత్నంలోనే ఇండస్ట్రీ దృష్టిని ఆకర్షించింది.

# మళ్లీ పుంజుకున్న 'మన శంకర వరప్రసాద్ గారు' వసూళ్లు..


## లాంగ్ వీకెండ్లో మెగా జోరు!




మెగాస్టార్ చిరంజీవి నటించిన 'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రం బాక్సాఫీస్ వద్ద మరోసారి తన సత్తా చాటుతోంది. సంక్రాంతి తర్వాత రెండో వారంలో వసూళ్లు కాస్త నెమ్మదించినట్లు కనిపించినా, లాంగ్ వీకెండ్ రావడంతో సినిమా మళ్లీ పుంజుకుంది. శుక్రవారం సాయంత్రం నుంచే థియేటర్లలో ప్రేక్షకుల సందడి పెరిగింది. సంక్రాంతి కానుకగా దర్శకుడు అనీల్ రావిపూడి తెరకెక్కించిన ఈ సినిమాకు తొలి వారంలో ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన లభించింది. పండగ సెలవులు, చిరంజీవి క్రేజ్?తో పాటు ఫ్యామిలీ ఆడియన్స్? నుంచి పాజిటివ్ టాక్ రావడంతో భారీ వసూళ్లు నమోదయ్యాయి. అయితే, రెండో వారంలోకి అడుగుపెట్టాక, ముఖ్యంగా వీక్?డేస్?లో వసూళ్ల వేగం తగ్గడంతో సినిమా జోరు తగ్గిందనే విశ్లేషణలు మొదలయ్యాయి. తాజాగా లాంగ్ వీకెండ్ కలిసిరావడంతో ఈ అనుమానాలకు తెరపడింది. ఫ్యామిలీ ఆడియన్స్ పెద్ద సంఖ్యలో థియేటర్లకు వస్తుండటంతో రాబోయే మూడు నాలుగు రోజులు సినిమాకు కీలకంగా మారనున్నాయని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ వీకెండ్ కలెక్షన్లు సినిమా ఫైనల్ రన్?పై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం ఉంది. ఈ సినిమాలో విక్టరీ వెంకటేశ్? 'వెంకీ గౌడ'గా కనిపించిన కామియో పాత్రకు విశేష స్పందన లభిస్తోంది. చిరంజీవి-వెంకటేశ్?ల కాంబినేషన్? తెరపై ఆకట్టుకుందని ప్రేక్షకులు చెబుతున్నారు. నయనతార హీరోయిన్?గా నటించిన ఈ చిత్రానికి భీమ్స్ అందించిన సంగీతం, సాహు గారపాటి-సుష్మిత కొణిదెల నిర్మాణ విలువలు కూడా బలంగా నిలిచాయి.

# ఇష్యూని తప్పుదోవ పట్టించారు...

## ట్రోలింగ్ పై రేణూ దేశాయ్ స్పందన



వీధి కుక్కల దాడి ఘటనలపై సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై నటి, సామాజిక కార్యకర్త రేణు దేశాయ్ తీవ్రంగా స్పందించారు. తనను లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేయడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదని, సమస్య పరిష్కారం కాదని ఆమె స్పష్టం చేశారు. ఇటీవల వీధి కుక్కల సమస్యపై తాను ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి 30 నిమిషాలకు పైగా సుదీర్ఘంగా మాట్లాడానని, అయితే అందులో కొన్ని మాటలను మాత్రమే తీసుకుని వక్రీకరించారని రేణు దేశాయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను చెప్పిన ఉద్దేశాన్ని పక్కన పెట్టి, ఇష్టం వచ్చిన రీతిలో వీడియోలను వైరల్ చేస్తూ అసలు విషయాన్ని తప్పుదోవ పట్టించారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్దేశపూర్వకంగానే తనపై ట్రోల్స్ చేయిస్తున్నారని, ఇది సరైన పద్ధతి కాదని ఆమె పేర్కొన్నారు. కొన్ని కుక్కలు మనుషులను ఇబ్బంది పెట్టిన మాట వాస్తవమే కావొచ్చని, కానీ ఆ కారణంతో వీధుల్లో ఉన్న అన్ని కుక్కలను ఇబ్బంది పెట్టడం ఏమాత్రం సబబు కాదని రేణు దేశాయ్ అభిప్రాయపడ్డారు.

TELUGU RASTRAM . Printed, Published and Owned by A.RAJASEKHAR. Printed at Ajay Sri Printers, D.No. 4/151, Aithabathulavari centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P Published at D.No. 4-151, Aithabathulavari Centre, S.Yanam, Uppalaguptam Mandal, Dr B.R. ambedkar konaseema Dist, A.P. Editor: A.RAJASEKHAR, . RNI NO. APTEL/2016/66202, email: telugurastram2016@gmail.com, Phone No. 8074368339